తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
06 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను
70 శాతానికి పెంచాలి
కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో నెలకు కనీసం 300 ప్రసవాలు జరగాలి
- గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకు 200 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి
- ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణులకు నిరంతర ఫాలోఅప్ నిర్వహించాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై గర్భిణులకు అవగాహన కల్పించాలి
- గర్భిణులకు అందే వైద్య సేవలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను ప్రస్తుతమున్న 50 శాతం నుంచి 70 శాతానికి పెంచేలా వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపుపై సంబంధిత వైద్యాధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం 50 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయని,ఈ సంఖ్యను 70 శాతానికి పెంచేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిరంతర ఫాలోఅప్ నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి గర్భిణికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, ప్రసవ సదుపాయాలపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో ప్రతి నెల కనీసం 300 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రతి నెల కనీసం 200 ప్రసవాలు జరిగేలా అవసరమైన కార్యాచరణ రూపొందించు కోవాలని సూచించారు.గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు, ప్రసవ సేవలు సకాలంలో అందేలా చూడాలని, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై **వార్తా లోపలి పేజీలో**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే
చెకుముకి సైన్స్ సంబురాలు
కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా గోడప్రతుల ఆవిష్కరణ
చెకుముకి పరీక్షకు అన్ని పాఠశాలలు సహకరించాలని కలెక్టర్ ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 జనంసాక్షి: ఆలోచనలు, పరిశీలన శక్తి, సృజనాత్మకతను పెంపొందించి, విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేందుకు 'చెకుముకి సైన్స్ సంబురాలు' ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సమాజంలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు, దాదాపు 40 ఏళ్లుగా జనవిజ్ఞాన వేదిక వివిధ రూపాల్లో చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించే ఈ 'సైన్స్ టాలెంట్ టెస్ట్' లు ఈ నెల 12న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయి పరీక్షలు.. అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 11,12,13 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని జేవీవీ జిల్లా అధ్యక్షులు సక్కి ఉదయ్ కుమార్ తెలిపారు. అలాగే జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు అజయ్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచడానికి ఈ 'టాలెంట్ టెస్ట్' చాలా ఉపయోగపడుతుందని పేర్కొనగా.. ఈ అవకాశాన్ని అన్ని పాఠశాలలూ సద్వినియోగం చేసుకోవాలని చెకుముకి జిల్లా బాధ్యులు మల్లని శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా కమిటీ ముఖ్య సభ్యులు ఖెల్గే పండరి,సిహెచ్ గంగాధర్, బాస రాజేశ్వర్, పులి జైపాల్, రామ్మోహన్ రావు, ఆతీ. రవీంద్రనాథ్ సూరి, శ్రీహరి ఆచార్య, షకీల్ అహ్మద్, ఎం ఏ బారి, బొడ్డు లక్ష్మణ్, తిమ్మాపురం దిలీప్, కే గంగాధర్, వి గంగారాం, ఆర్ గిరి, వంశీరాజ్, గైక్వాడ్ రాంచందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా
పనిచేసిన వాడే నాయకుడు
పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు - జిల్లాలో మొదటి స్థానం
శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు : ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



లింగంపేట్ నవంబర్ 5(జనం సాక్షి)

గ్రామ ప్రజలకు జవాబుదారీగా పనిచేసిన వాడే అసలైన నాయకుడనిపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి తీరుతామని లింగంపేట మండలం జిల్లాలో మొదటి స్థానంలో ఉందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు.గురువారం లింగంపేట మండలంలోని జగదాంబ తండా 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టి గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని ప్రారంభించారు అనంతరం 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ఒంటరి పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ నూతన భవనం టెంకాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు .10 లక్షల రూపాయల వ్యయంతో. గ్రామ మహిళ సంఘం భవనానికి భూమి పూజ చేశారు .లింగంపల్లి గ్రామంలో 33/11 సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

వార్తా లోపలి పేజీలో

5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్
ముగింపు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



ఎడపల్లి, నవంబర్ 5 (జనంసాక్షి) :

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్?2026 ముగింపు కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. నిజామాబాద్ జిల్లాలో ఈ నే?ల25-11-2026 నుండి తేది : 28-11-2026 వరకు నిర్వహించే ఐదవ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 సంబంధించిన వాటర్ స్పోర్ట్స్ అథ్లెటిక్స్ సైక్లింగ్ క్రాస్ కంట్రీ స్విమ్మింగ్ ఆర్చరీ మొదలగు విభాగాలను నుండి క్రీడాకారులు నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా వారికి అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరిగింది. ఈ సందర్భంగా జానకంపేటలోని పోలీస్ శిక్షణ కేంద్రం, మోపాల్‌లో ఏర్పాటు చేస్తున్న ఆర్చరీ పోటీ స్థలం, అలీ సాగర్ బోటింగ్ , నిజామాబాద్‌లోని ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్, పాల్దా మరియు జన్నపల్లి ప్రాంతాల్లోని రన్నింగ్ పోటీల నిర్వహణ స్థలాలను సందర్శించి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరుకానున్న పోలీస్ క్రీడాకారులు , అధికారులు , అతిథులకు వసతి సౌకర్యాలు , భోజన ఏర్పాట్లు , తాగునీరు , పారిశుద్ధ్యం , వైద్య సదుపాయాలు

ప్రజలకు జవాబుదారీగా పనిచేసిన వాడే నాయకుడు

పోతాయిపల్లి గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ మాజీ సర్పంచ్ ఆకుల లక్ష్మీనారాయణ గత మూడు రోజుల క్రితం మృతి చెందారు తో పాటు పలువురు కుటుంబాలను ఆయన పరామర్శించారు

లింగంపేట మండల కేంద్రంలో ని బాలికలు ఉన్నత పాఠశాలలో94 లక్షల రూపాయల వ్యయంతో అదన ప్రజల నిర్మాణానికి భూమి పూజ చేశారు.

సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుమంజూరు చేసి సొంతింటి కలను నెరవేరుస్తానన్నారు. గత పాలకులు పేదవారికి ఇండ్లు నిర్మించిన దాఖలాలు లేవని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టడం జరిగిందని జిల్లాలో ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం ఆదర్శంగా నిలిచిందన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందుతూనే పాలన యంత్రాంగం ప్రజలకు సేవలు అందిస్తుందని గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి ప్రజలకు ప్రజాప్రతినిధులు జవాబుదారీగా పని చేయాలన్నారు. ప్రజల్లో ఉంటూ నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకున్న వాడే అసలైన నాయకుడని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. లింగంపేట మండలం జగదంబ తండా గ్రామపంచాయతీ నూతన భవనం సొంతగా సర్పంచ్ జోక్యం చేసుకొని హంగు ఆర్భాటలతో నిర్మాణం చేపట్టడం ఆదర్శంగా నిలిచిందన్నారు ఆ గ్రామంలో 45 ఇందిరమ్మ గృహాలు నిర్మాణం చేపట్టి మండలంలో జగదంబ తండా గుడిసెలు లేని గ్రామ పంచాయతీగా ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు స్థలము అందించిన దాతలు ఆయన అభినందించారు. అదేవిధంగా బాణాపూర్ సర్పంచ్ పీర్ సింగ్ గ్రామ సచివాల నిర్మాణం సొంత స్థలాన్ని భవన నిర్మాణానికి అందించి ఆదర్శంగా నిలిచారారు ఆయనను అభినందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా ప్రమాణాలకు పెద్దపీట వేసిందన్నారు కార్పొరేట్ విద్యను అందించడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది ఆయన అన్నారు

.జగదాంబ తండా గ్రామ అభివృద్ధికి సహకరించి, భవనాల నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన దాతను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గ్రామంలో అభివృద్ధి పనులను ముందుండి నడిపిస్తూ, భవనాలు మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్‌ను అభినందించారు.గత రెండున్నర సంవత్సరాల పాలనలో జగదాంబ తండా గ్రామ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా ×గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు, మహిళా సంఘ భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 20 లక్షలు కేటాయించడంతో పాటు, గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాలుగు బోర్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

మహిళా సంఘ భవన నిర్మాణం కోసం గ్రామ మహిళలు తనను కోరగా, వారి అవసరాన్ని గుర్తించి రూ. 10 లక్షల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ భవనం మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, మహిళా సంఘాల రికార్డులను భద్రపరుచుకోవడానికి, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.మహిళా సంఘ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి తమ కలను సాకారం చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు జగదాంబ తండా గ్రామ మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎల్లారెడ్డి



నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సాయిరాం యాదవ్ గోకుల్, జగదంబ తండా సర్పంచ్ సరూప, సర్వనన్, ఒంటరిపల్లి సర్పంచ్ సౌజన్య కృష్ణారెడ్డి, లింగంపల్లి సర్పంచ్ ప్రత్యూష సాయిరాం, లింగంపేట్ సింగల్ విండో చైర్మన్ బుర్ర నారా గౌడ్, శెట్టిపల్లి సంగారెడ్డి సింగిల్ విండో చైర్మన్ మనిగిరి నాగరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ దశరథ నాయక్, సర్పంచుల పోరు అధ్యక్షులు సక్రు నాయక్, సర్పంచులు కౌడ రవి, రాజు, కాశిరాం, శ్రీనివాస్ సజీవులు, సంతోష్, బాబు, పీర్ సింగ్, మాన్సింగ్, నంద్యా నాయక్, తో పాటు ఆయా శాఖలకు చెందిన అధికారులు , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

ముగింపు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

తదితర అంశాలను సమీక్షించారు. క్రీడా పోటీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్రీడాకారులకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, మస్తాన్ అలీ, సిఐలు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు , ఎస్సైలు , డి వై ఎస్ ఓ శ్రీ పవన్ కుమార్ , ఆర్చరీ కోచ్ శ్రీ ఎన్. రవీందర్ , అథ్లెటిక్ సెక్రటరీ కోచ్ శ్రీ రాజా గౌడ్ , స్విమ్మింగ్ ఇంచార్జి శ్రీ ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పరిరక్షణకు పాటుపడాలి

బీజేపీ అధ్యాత్మిక సెల్ సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 జనంసాక్షి:

జిల్లాలోని ఆలయాల పరిరక్షణకు పాటుపడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ అధ్యాత్మిక సెల్ నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ఆధ్యాత్మిక సెల్ హిందూ ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా జిల్లాలో చారిత్రాత్మక ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. వాటి భూముల పరిరక్షణ చేపట్టాలన్నారు. ఆలయాలపై దాడులు వ్యతిరేక కార్యకలాపాలను ఎదిరించి ఆసరాగా నిలవాలని సూచించారు. హిందువులందరినీ కలుపుకొని సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఆలయాల భూముల కబ్జాలను ఆక్రమణలను అడ్డుకోవాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీలను నియమకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యాత్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ సూర్య ప్రకాష్ రావు, కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్, జాయింట్ కన్వీనర్ నవీన్, జిల్లా కన్వీనర్ మేఘా సుబేదార్, రాష్ట్ర సలహాదారు ఉదయ్ మహారాజు, జిల్లా కో కన్వీనర్ రాజేష్, చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ 28 అంశాలకు ఆమోదం

◆ మున్సిపల్ లోనే నూతన భవన నిర్మాణానికి ఆమోదం ◆ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు

ఆర్మూర్,నవంబర్ 5(జనంసాక్షి):

ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు.మొత్తం 28 అంశాలకు చర్చకు ప్రవేశపెట్టగా,అన్ని అంశాలకు మెజారిటీ సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనెలహరి రఘు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు మాట్లాడుతూ మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి మెజారిటీ సభ్యులు మున్సిపల్ భవనంలోనే నిర్మించేందుకు ఆమోదం తెలిపారన్నారు.పారిశుద్ధ నిర్వహణ,త్రాగునీరు సంబంధిత అంశాలకు పెద్దపీట వేసినట్టు చెప్పారు.ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు నీటి వినియోగాన్ని అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు.

పార్టీలకతీతంగా నిధులు..

ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు సర్వసభ్య సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు.కౌన్సిలర్లు భూపేందర్,నర్మే నవీన్ మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన 28 అంశాలను మెజారిటీ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపామన్నారు.మున్సిపాలిటీ పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థానంలో నూతన భవన నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు చెప్పారు.



రానున్న రోజుల్లో నీటి కొరత దృష్ట్యా వార్డుల వారిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్మూర్ మున్సిపాలిటీలో అవకతవకలు, అక్రమాలు జరుగుతున్నాయి అనేది అవాస్తవమన్నారు.ఏడవ వార్డులోని బీజేపీ కౌన్సిలర్ అక్రమాలు జరిగాయని స్థానిక బీజేపీ ఎమ్మెల్యేనే పట్టించుకోవడంలేదని సోషల్ మీడియాలో బహిర్గతం చేశారన్నారు.గత 10 ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ హయాంలో అధికారం లో ఉన్న కౌన్సిలర్లకే నిధులు అందాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పార్టీలకతీతంగా వార్డు కౌన్సిలర్లు అందరికీ నిధులు సమకూర్తున్నా యన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి బాటలో ముందుందని,పట్టణ అభివృద్ధి పనులలో అందరి భాగస్వామ్యం ఉండాలని హితవు పలికారు.ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా మున్సిపాలిటీ పాలకవర్గం సజావుగా సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు గోనె రఘు,జో శ్రీను,డార్లింగ్ రమేష్, సృజన్, గంగూలీ గౌడ్,తాటి హనుమాన్లు, కోడిగెల మల్లయ్య, బండారి ప్రసాద్ లు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణతో పాటు అక్షరాస్యతను పెంపొందించుకోవాలి

మహిళలు విద్యా, ఆర్థిక స్వావలంబన సాధించాలి

వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 5 (జనంసాక్షి):



కుట్టు శిక్షణతో పాటు అక్షరాస్యతను పెంపొందించుకోవడం ద్వారా మహిళలు విద్యాపరంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని వయోజన విద్య ఉపసంచాలకులు ఏ. పురుషోత్తం అన్నారు. గురువారం మోస్రా మండలం గోవూర్ గ్రామంలో వయోజన విద్యాశాఖ, స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఉల్లాస్ ? నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ పొందుతున్న అక్షర వాలంటీర్లకు అక్షర వికాసం వాచకంపై ఒకరోజు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉల్లాస్ రిసోర్స్ పర్సన్ రాములు చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాల బోధనతో పాటు పొదుపు, బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులపై కూడా వివరించారు.కార్యక్రమంలో గోవూర్ సర్పంచ్ రవి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, ఎంఈఓ నాగనాథ్, ఎంపీఓ, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. మహిళలు కుట్టు శిక్షణతో పాటు అక్షరాస్యతను పెంపొందించుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని పురుషోత్తం సూచించారు.

క్రీడలు మానసిక వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి

తెలంగాణ యూనివర్సిటీ. ఉపకులపతి ప్రొఫెసర్ టి.యాదగిరి రావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 జనంసాక్షి: తెలంగాణ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్?టీ7 క్రీడా టోర్నమెంట్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి.యాదగిరిరావు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో అప్లైడ్ ఎకనామిక్స్, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ, ఇంటిగ్రేటెడ్ ఫార్మసీ, ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరిరావు క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం, ఏకాగ్రత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో స్నేహభావాన్ని, సమష్టి కృషిని, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్?1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సీ హెచ్ శ్రీనివాస్ ఉపకులపతి వెంట పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

పోలీస్ క్రీడోత్సవాల ముగింపు ఏర్పాట్లపై సీపీ నిఘా

క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నవంబర్ 25 నుండి 28 వరకు ఘనంగా రాష్ట్రస్థాయి పోటీలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 జనంసాక్షి:

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్?2026 ముగింపు మరియు క్రీడా ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐ.పి.యస్. గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ నెల (నవంబర్) 25 నుండి 28వ తేదీ వరకు నిజామాబాద్ వేదికగా జరుగనున్న ఈ ఐదవ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో వాటర్ స్పోర్ట్స్, అథ్లెటిక్స్, సైక్లింగ్, క్రాస్ కంట్రీ, స్విమ్మింగ్, ఆర్చరీ తదితర విభాగాల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు తరలివస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

వివిధ క్రీడా స్థలాల పరిశీలన..

ఈ పర్యటనలో భాగంగా సీపీ జానకంపేటలోని పోలీస్ శిక్షణ కేంద్రం మోపాల్‌లో ఏర్పాటు చేస్తున్న ఆర్చరీ పోటీ స్థలం, అలీ సాగర్ బోటింగ్ పాయింట్, నిజామాబాద్‌లోని ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్, అలాగే పాల్దా మరియు జన్నపల్లి ప్రాంతాల్లోని రన్నింగ్ పోటీల నిర్వహణ స్థలాలను ఆయన స్వయంగా సందర్శించారు. రాష్ట్ర నలుమూలల నుంచి హాజరుకానున్న పోలీస్ క్రీడాకారులు, అధికారులు మరియు ముఖ్య అతిథుల కోసం వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు తదితర అన్ని అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. క్రీడా పోటీలు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా సాగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్రీడాకారులకు నాణ్యమైన వసతులు కల్పించాలని సూచించారు. ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, ముందస్తు ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రస్థాయి క్రీడా సంబరాన్ని అత్యంత విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సీసీఎస్, ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, మస్తాన్ అలీ, అలాగే పలువురు సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్, ఆర్చరీ కోచ్ ఎన్. రవీందర్, అథ్లెటిక్ సెక్రటరీ ఉ కోచ్ రాజా గౌడ్, స్విమ్మింగ్ ఇన్‌చార్జి ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీలో ఘనంగా వికసిత్ భారత్ యువ సంవాద్-2026



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 జనంసాక్షి:

భారత ప్రభుత్వ మై భారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ యూనివర్సిటీలో వికసిత్ భారత్ యువ సంవాద్?2026 ను నేడు యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరి రావు, గౌరవ అతిథిగా జిల్లా యువజన అధికారి బి. రమేష్ లు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు మాట్లాడుతూ వికసిత్ భారత్?2047 లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రజాస్వామ్య విలువలు, పౌర బాధ్యతలను పాటించాలని సూచించారు. అనంతరం నేషనల్ యూత్ ఐకాన్ ప్రబల్ చౌహాన్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాదులని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రాధాన్యతను వివరిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు, ప్రొఫెసర్ సి.హెచ్. ఆంజనేయులు, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్. నేతా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అలీం ఖాన్, డాక్టర్ బ్రహ్మరాంబిక, డాక్టర్ సి.హెచ్. నరసయ్య, డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, డాక్టర్ ఎన్. స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు

పదేళ్ల కఠిన కారాగార శిక్ష

నిజామాబాద్ సెషన్స్ జడ్జి భారత్ లక్ష్మి సంచలన తీర్పు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 జనంసాక్షి:

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు పదేళ్ల కఠిన కారాగార శిక్షలు విధిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జి.వి.ఎన్. భారత్ లక్ష్మి గురువారం తీర్పు వెలువరించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామం నివాసులైన బాలస్వామి, సబ్బని ఉమా మహేశ్వరి ప్రేమించుకుని ఏప్రిల్ 2012 సంవత్సరంలో కులాంతర వివాహం చేసుకున్నారు. వీరి దాంపత్య జీవితంలో ఒక కుమారుడు, ఒక కుమార్తె జన్మించారు. పదేళ్లు వారి జీవితం ఒడు?దుకులతో కొనసాగింది. డబ్బులు అవసరమైనప్పుడు భార్యను శారీరకంగా హింసించి, మానసిక బాధలకు గురి చేసి పుట్టింటి నుండి తీసుకోరమ్మని బాలస్వామి బలవంతంగా పంపించేవాడు. కూతురు బాధలు చూడలేక అవసరమైనప్పుడు ఉమా తల్లి సబ్బని నిర్మల ఆదుకునేది. ధర్మారం గ్రామంలో నిర్మలకు ఓపెన్ ప్లాట్ ఉన్నది అది అమ్మేసి అందులో వచ్చే సగం డబ్బులు ఇచ్చే విధంగా తల్లిదండ్రులను బలవంతం చేయమని కొన్నేళ్లుగా భార్యను వేధింపులు చేయసాగాడు. భర్త వేధింపులు భరించలేక ఉమా మహేశ్వరి 2024 సెప్టెంబర్ 20న తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణ లో రుజువు నట్లు సెషన్స్ జడ్జి భారత లక్ష్మి తమ తీర్పు లో నిర్ధారించారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 85 భార్య పట్ల క్రూరత్వం గా ప్రవర్తించినందుకు గాను మూడు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. సెక్షన్ 108 ఆత్మహత్యకు ప్రేరేపించే అందుకుగాను మరో ఏడు సంవత్సరాల కఠిన ఖరాగార శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా ఖరారు చేశారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా మూడు నెలల చొప్పున జైలు శిక్ష అనుభవించాలని సెషన్స్ జడ్జి భారత లక్ష్మి తమ తీర్పు లో పేర్కొన్నారు. జైలు శిక్ష లన్నీ ముద్దాయి బాలస్వామి ఏకకాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు.

న్యాయవాదుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శలగండ్ల వెంకట్ యాదవ్..

నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం..

హెల్త్ పాలసీ, డెత్ బెనిఫిట్స్ పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 జనంసాక్షి:

న్యాయవాదుల సంక్షేమం కోసం బార్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శలగండ్ల వెంకట్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన నిజామాబాద్ బార్ అసోసియేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో న్యాయవాదులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కూలంకషంగా చర్చించారు. న్యాయవాదుల భద్రత, సంక్షేమం కోసం పలు కీలక డిమాండ్లను ఈ సందర్భంగా ప్రభుత్వం ముందుంచారు. న్యాయవాదులు ప్రస్తుతం వర్తిస్తున్న హెల్త్ పాలసీని రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచాలి, న్యాయవాది లకు సంబంధించిన మరణ ప్రయోజనాలు రూ. 10 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచేలా చర్యలు తీసుకోవాలి, కాలం చెల్లిన న్యాయవాది ఫీజు రూల్స్‌ను వెంటనే సవరించాలన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలకంఠ రావు, జనరల్ సెక్రటరీ సుభాష్ రెడ్డి, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ పరిపూర్ణ, మాజీ బార్ అస్సోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయరెడ్డి, ఎం. రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



బాన్సువాడ అభివృద్ధికి 65 కీలక అంశాలపై చర్చ

పలు తీర్మానాలకు ఆమోదం

◆వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు..

◆అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం



బాన్సువాడ, నవంబర్ 5 (జనంసాక్షి):

పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా బాన్సువాడ పురపాలక సంఘ సాధారణ సమావేశం గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ కాసుల విజయ బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, భవన నిర్మాణాలు తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. మొత్తం 65 అంశాలను సమావేశం ముందుంచి చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక

రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. వేసవి కాలంలో ప్రతి వార్డుకు నిరంతర మంచినీటి సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించడంతో పాటు నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని నిర్ణయించారు.

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

పట్టణ పరిధిలో సంబంధిత శాఖల అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్లు ఏర్పాటు చేయకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగానే భవన నిర్మాణాలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

పట్టణంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై సభ్యులు వార్డుల వారీగా చర్చించారు. సీసీ రహదారుల నిర్మాణం, మురుగునీటి కాలువల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా వంటి ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై చర్చించి, అవసరమైన పనులకు తీర్మానాలు చేశారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

ప్రజా అవసరాలే లక్ష్యంగా పట్టణ అభివృద్ధి

బాన్సువాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు మెరుగైన పురపాలక సేవలు అందించడమే లక్ష్యంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ రేష్మాబేగం ఎజాజ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జిగా బండారి నరేష్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 జనంసాక్షి:

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ బండారి నరేష్ ను నియమించినట్లు నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు.బీసీ సంఘం బలోపేతం చేయడంలో భాగంగా వివిధ నియోజకవర్గ ఇన్చార్జిలను అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం పటిష్ట నిర్మాణాన్ని చేయాలని జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశం మేరకు గురువారం బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడుగా మరియు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బండారి నరేష్ ని నియామకం చేసినట్టు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే పెద్ద నియోజకవర్గమైన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బండారి నరేష్ రాకతో బలోపేతం అవుతుందని నరాల సుధాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు బుస్సా ఆంజనేయులు, దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్ దేశాయి గంగాధర్, అంకం రావు, బాలన్న, హనుమాండ్లు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు నిర్వహించటం లేదు

◆భార్యాభర్తలకు వేరువేరు జాబ్ కార్డులు..

◆ఎఫ్ఏ, సెక్రెటరీలపై అడిషనల్ డిఆర్డిఓ ఆగ్రహం..

◆ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి : అడిషనల్ డిఆర్డిఓ



పెద్ద కొడప్గల్ నవంబర్ 05 (జనంసాక్షి):

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పింఛన్ లపై 5వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. 01 ఏప్రిల్ 2025 నుంచి 31 మార్చి 2026 వరకు ఆర్థిక సంవత్సరంలో 24 గ్రామ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులపై (కూలీల వేతనం, సామాగ్రి ఖర్చు కలిపి 2,92,77,028 రూపాయలు) తనిఖీ బృందం గ్రామాల వారిగా తాము నిర్వహించిన తనిఖీలో తేలిన అంశాలను, లోపాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మస్టర్ లలో ఉపాధి హామీ కూలీలకు బదులు ఇతరులు సంతకాలు చేశారని, కొందరికి పనిచేయకుండానే హాజరు వేసి డబ్బులు చెల్లించినట్లు, మరికొందరు చేసిన పని దినాల కంటే తక్కువ రోజులు హాజరు వేసి తక్కువ డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. నర్సరీల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నట్లు, తనిఖీలో ఉండాల్సిన దానికంటే తక్కువ మొక్కలు ఉన్నట్లు, నాటిన మొక్కల కంటే బ్రతికున్న మొక్కలకు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయని, కొన్ని రికార్డులు చూపించలేదని తెలిపారు. కొన్ని పని జరిగిన ప్రదేశాలలో బోర్డులు ఏర్పాటు చేయలేదని తెలిపారు. కొన్ని గ్రామాలలో భార్యభర్తకు వేరువేరు జాబ్ కార్డులు ఉన్నట్లు తమ తనిఖీలో తేలిందని తెలిపారు. తనిఖీ బుక్కులో రాసిన రికవరీ డబ్బులను 15 రోజులలో చెల్లించాలని అడిషనల్ డిఆర్డిఓ సూచించారు. పింఛన్లకు సంబంధించిన రికార్డులు చూపించలేదని తెలుపగా అడిషనల్ డిఆర్డిఓ కుటుంబరావు మాట్లాడుతూ గ్రామంలో ఎన్ని పింఛన్లు, ఏ రకమైన పింఛన్లు వస్తున్నాయో రికార్డులు రాయకుంటే ఎలా తెలిసేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా కచ్చితంగా రికార్డులు ఏర్పాటు చేసి నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అన్ని రకాల రికార్డులను రాయడంతో పాటు ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ కుటుంబరావు, ఏపీఓ పూర్ణచంద్రోదయ కుమార్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఏపీఓ సుదర్శన్, ఎస్ఆర్పి చిరంజీవి, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, తనిఖీ బృందం, తదితరులు పాల్గొన్నారు.

భక్తిపారవశ్యంలో బాన్సువాడ..

శబరిమలకు సువర్ణ భూమి మహా పాదయాత్ర ప్రారంభం

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రకు జెండా ఊపిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ నవంబర్ 5 (జనంసాక్షి)

బాన్సువాడ: స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో బాన్సువాడ పట్టణం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. బాన్సువాడ నుంచి పవిత్ర శబరిమల క్షేత్రం వరకు చేపట్టిన “సువర్ణ భూమి శబరిమల మహా పాదయాత్ర” గురువారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం బాన్సువాడ నుంచి శబరిమల వరకు పాదయాత్రగా బయలుదేరుతున్న అయ్యప్ప భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి జెండా ఊపి మహా పాదయాత్రను ఘనంగా ప్రారంభించారు. అయ్యప్ప స్వామి నామస్మరణలు, భక్తుల



శరణుఘోషల మధ్య పాదయాత్ర ప్రారంభం కావడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష ఆధ్యాత్మికతతో పాటు క్రమశిక్షణ, నియమ నిష్ఠలు, ఐక్యత, సేవాభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. శబరిమల యాత్ర విజయవంతంగా, సురక్షితంగా సాగాలని, స్వామి వారి కృపతో భక్తులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ ఆర్డీవో అడ్లా రవీందర్ రెడ్డి, పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అయ్యప్ప గురుస్వాములు, స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాల మధ్య మహా పాదయాత్రకు ఘనంగా వీడ్కోలు పలికారు. స్వామియే శరణం అయ్యప్ప!

యువ పార్లమెంట్-2027కు తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థిని సందీప్తి ఎంపిక

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ.. రాష్ట్రస్థాయికి అర్హత

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 5 (జనంసాక్షి): యువ పార్లమెంట్?2027కు తెలంగాణ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-ఎఎ వాలంటీర్, వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సరం ఎం.ఎస్సీ విద్యార్థిని బద్దుల సాందీప్తి ఎంపికైంది. జిల్లా యువజన అధికారి, మై భారత్ (మై భారత్) ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2027, యువ పార్లమెంట్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి నిజామాబాద్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీ లకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ టి.యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి సాందీప్తిని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక, ప్రజాస్వామ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఉపకులపతి సూచించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె. అపర్ణ, వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ ఎం. అరుణ, ప్రొఫెసర్ బి. విద్యావర్ధిని, విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ యూనిట్?ఎఎ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్ అబ్దుల్ హలీం ఖాన్ సాందీప్తిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి విశ్వవిద్యాలయానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



రక్త క్యాన్సర్‌కు ఆధునిక వైద్యం.. రోగులకు కొత్త భరోసా!

కార్-టి సెల్ థెరపీతో వైద్యరంగంలో సరికొత్త విప్లవం

బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్, ఇమ్యునోథెరపీతో మెరుగైన చికిత్సా అవకాశాలు ?

హైదరాబాద్‌లోనూ అందుబాటులో ఆధునిక వైద్య సేవలు



హైదరాబాద్ **(జనంసాక్షి):**

ఒకప్పుడు ప్రాణాంతక వ్యాధిగా భావించిన రక్త క్యాన్సర్‌కు ప్రస్తుతం ఆధునిక వైద్య విధానాలతో మెరుగైన చికిత్సా అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, కార్-టి సెల్ థెరపీ వంటి అత్యాధునిక చికిత్సలు రక్త క్యాన్సర్ బాధితులకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయి.చచచ రక్త క్యాన్సర్ అంటే ఏమిటి?రక్త కణాలు, ఎముక మజ్జ, శోషరస వ్యవస్థకు సంబంధించిన క్యాన్సర్లను రక్త క్యాన్సర్‌గా పరిగణిస్తారు. శరీరంలో రక్త కణాల ఉత్పత్తిపై నియంత్రణ కోల్పోయినప్పుడు అసాధారణ కణాలు అధికంగా పెరిగి ఆరోగ్యకరమైన రక్త కణాల పనితీరును దెబ్బతీస్తాయి.లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా రక్త క్యాన్సర్‌లో ప్రధాన రకాలు. వీటికి వేర్వేరు లక్షణాలు, పరీక్షలు, చికిత్సా విధానాలు ఉంటాయి.చచచ కార్-టి సెల్ థెరపీతో సరికొత్త చికిత్సకార్-టి సెల్ థెరపీ రక్త క్యాన్సర్ చికిత్సలో ఆధునిక విధానంగా గుర్తింపు పొందుతోంది. ఈ చికిత్సలో రోగి రక్తంలోని టీ-కణాలను సేకరించి , ప్రయోగశాలలో జన్యుపరమైన మార్పులు చేసి క్యాన్సర్ కణాలను గుర్తించి నాశనం చేసేలా తయారు చేస్తారు. అనంతరం వాటిని తిరిగి రోగి శరీరంలోకి ప్రవేశపెడతారు. ముఖ్యంగా కొన్ని రకాల లుకేమియా, లింఫోమా వ్యాధుల్లో ఈ చికిత్స మంచి ఫలితాలను చూపిస్తోంది. అయితే అన్ని రకాల రక్త క్యాన్సర్లకు ఈ విధానం వర్తించదు. రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి రకం, తీవ్రత ఆధారంగా వైద్యులు నిర్ణయం తీసుకుంటారు.చచచ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్‌తో మెరుగైన అవకాశాలుఎముకల లోపల ఉండే ఎముక మజ్జ రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. క్యాన్సర్ లేదా ఇతర వ్యాధుల కారణంగా ఈ వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు తగిన పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన రక్త మూలకణాలను మార్పిడి చేస్తారు. రోగి వయస్సు, వ్యాధి స్వభావం, ఆరోగ్య పరిస్థితి, దాత లభ్యత ఆధారంగా వైద్యులు ఈ చికిత్సను సూచిస్తారు. ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీతో కొత్త మార్గాలుఇమ్యునోథెరపీ ద్వారా శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ క్యాన్సర్ కణాలను గుర్తించి ఎదుర్కొనేలా సహాయపడుతుంది. టార్గెటెడ్ థెరపీ ద్వారా క్యాన్సర్ కణాల పెరుగుదలకు కారణ మయ్యే నిర్దిష్ట లక్షణాలను లక్ష్యంగా చేసుకుని చికిత్స అందిస్తారు. హైదరాబాద్ లో ఆధునిక వైద్య సేవలుహైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రు ల్లో రక్త సంబంధిత వ్యాధుల చికిత్స, మెడికల్ ఆంకాలజీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్, సెల్యులార్ థెరపీ విభాగాలు అభివృద్ధి చెందుతున్నాయి. కార్-టి సెల్ థెరపీతో పాటు దేశీయంగా అభివృద్ధి చేసిన ఆధునిక చికిత్సలు కూడా రక్త క్యాన్సర్ బాధితులకు కొత్త అవకాశాలను అంది స్తున్నాయి. రక్త క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దుకారణం తెలియకుండా తరచూ జ్వరం రావడం, అకారణంగా బరువు తగ్గడం, నిరంతర అలసట, రక్తహీనత, తరచూ ఇన్ఫెక్షన్లు రావడం, మెడ లేదా చంకల్లో శోషరస గ్రంథులు వాపు, శరీరంపై నీలి మచ్చలు, అధిక రక్తస్రావం, ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం, ఎముకలు లేదా కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపించవచ్చు.అయితే ఈ లక్షణాలు ఉన్నంత మాత్రాన రక్త క్యాన్సర్ అని నిర్ధారించలేము. వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి.చచచ పరీక్షలతో వ్యాధి నిర్ధారణరక్త క్యాన్సర్‌ను గుర్తించేందుకు కంప్లీట్ బ్లడ్ కౌంట్, పెరిఫెరల్ బ్లడ్ స్మియర్, బోన్ మారో పరీక్ష, బయాప్సీ, ఫ్లో సైటోమెట్రీ, జన్యుపరమైన పరీక్షలు నిర్వహిస్తారు. వీటి ఆధారంగా వ్యాధి రకాన్ని, తీవ్రతను గుర్తించి చికిత్స నిర్ణయిస్తారు.చచచ అవగాహనే అసలైన ఆయుధంరక్త క్యాన్సర్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. వ్యాధిని సకాలంలో గుర్తించడం, నిపుణులైన వైద్యులను సంప్రదించడం, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. కుటుంబ సభ్యుల సహకారం, మానసిక ధైర్యం, పోషకాహారం కూడా రోగుల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి.ఆధునిక వైద్య పరిశోధనలు రక్త క్యాన్సర్ చికిత్సలో కొత్త మార్గాలను తెరుస్తున్నాయని, కార్-టి సెల్ థెరపీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్, ఇమ్యునోథెరపీ వంటి విధానాలు రోగులకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని యశోద హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ గణేష్ ఎస్. జై షట్వర్ వెల్లడించారు.

ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీలు

క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి

రూ.60 లక్షలతో క్రీడా మైదానాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సిరికొండ, నవంబర్ 05 జనంసాక్షి:

సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ జూనియర్ కళాశాలలో గురువారం ఎస్‌జీఎఫ్ (గ్రుఉఈ) ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం వివిధ పాఠశాలల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అంతకుముందు ఆదర్శ పాఠశాల ఆవరణలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాలీబాల్, క్రికెట్ మైదానాలు తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి ఎదురైనప్పుడు నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థుల చదువులు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయా లను కల్పిస్తూ ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

పామాయిల్ సాగులో అధిక దిగుబడి సాధించి

బడా భీమ్‌గల్ ఉత్తమ రైతు కు సన్మానం

○ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి సాధించడం అభినందనీయం

○రైతు సాధించిన విజయం ఇతర రైతులకు స్ఫూర్తిదాయకమన్న కాంగ్రెస్ నాయకులు



భీమ్‌గల్, నవంబర్ 5 జనంసాక్షి:

భీమ్‌గల్ మండలంలోని బడా భీమ్‌గల్ గ్రామానికి చెందిన రైతు అయిటి రవీందర్ పామాయిల్ సాగులో అధిక దిగుబడి సాధించి ఉత్తమ రైతు అవార్డు అందుకోవడం గ్రామానికి గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డి. స్వామి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం అయిటి రవీందర్‌ను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డి. స్వామి, ఇతర నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సంప్రదాయ పంటలకు భిన్నంగా పామాయిల్ సాగును ఎంచుకొని, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడి సాధించడం సాధారణ విషయం కాదన్నారు. రైతు రవీందర్ వ్యవసాయంపై చూపిన ఆసక్తి, కృషి,పట్టుదల ఆయనకు ఉత్తమ రైతు అవార్డు దక్కేలా చేశాయని కొనియాడారు. పామాయిల్ సాగులో సరైన పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని ఆయన నిరూపించారని పేర్కొన్నారు.ఒక రైతు సాధించిన విజయం మరికొందరు రైతులకు మార్గదర్శకంగా నిలుస్తుందని, రవీందర్‌ను ఆదర్శంగా తీసుకొని ఇతర రైతులు కూడా ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ప్రతిభ కనబరిచే రైతులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమని, ఇలాంటి అవార్డులు రైతుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. అనంతరం రైతు అయిటి రవీందర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయటి రవి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రాగుల మోహన్,సురేష్, బాల రాజ్, రావుల లింబాద్రి,కోమటి శంకర్, రాజేశ్వర్, జంగం ప్రభు,హరీష్, సుల్ల భోజన్న, తదితరులు పాల్గొన్నారు.



మహిళ మిస్సింగ్

ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

గంభీరావుపేట నవంబర్ 5 జనంసాక్షి ;

గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమైన ఘటనపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోరంటాల గ్రామానికి చెందిన బందెల నవిత (29) ఈ నెల 4వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో భర్త ప్రశాంత్‌తో చిన్నపాటి గొడవ పడి, తన 15 నెలల కుమారుడు హిమన్నుతో కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు.దీంతో భర్త ప్రశాంత్ ఫిర్యాదు మేరకు గంభీరావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళ బందెల నవిత, ఆమె కుమారుడు హిమన్ను ఆచూకీ తెలిసిన వారు గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌ను లేదా సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

ఆత్మ పిడి తిరుమల ప్రసాద్



ఎడపల్లి, నవంబర్ 5 (జనంసాక్షి) :

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) పిడి తిరుమల ప్రసాద్ కోరారు. గురువారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో రైతు నవీన్ కుమార్ వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆత్మ పిడి తిరుమల ప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులు తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. రైతులు వరి పంటకు అలవాటు పడడం జరిగిందని అయితే ఈసారి రైతులు ఆలోచనతో ముందుకు సాగుతూ ఆరుతడి పంటలను వేసి అధిక లాభాలను ఆర్జించాలన ఆయన అన్నారు. అలాగే సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తే మరిన్ని లాభాలు అందే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను పండించుకోవడంతో రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందని పంట దిగుబడి తక్కువగా వచ్చినప్పటికీ పంటకు గిట్టుబాటు ధర అధికంగా వస్తుందని ఆయన అన్నారు. సేంద్రియ ఎరువులను తయారు చేసుకునే విధానంను రైతులు నవీన్ వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యక్షంగా చూసి అవగాహన కల్పించుకోవాలని ఆయన అన్నారు. ఎల్ నీనో ప్రభావం ఎంతో అధికంగా ఉండబోతుందని అందువల్ల రైతులు ఇప్పటినుండే నీటి లభ్యతను నీటి ఆవశ్యకతను తెలుసుకొని ముందుకు సాగాలని అప్పుడే ఎల్ నీనో ను ఎదుర్కొనే అవకాశం ఉందని తిరుమల ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ జిల్లా చైర్మన్ కృష్ణ, ఆత్మ డైరెక్టర్ కంచరి శీను, సర్పంచ్ సత్యం, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్, ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు పోతన్న, రైతు నవీన్, రైతులు బొబ్బిలి శ్రీనివాస్, దేరడి అబ్బులు, కమలాకర్ రెడ్డి, యాసాడ రాజ్ కుమార్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

□రూ.22 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల ప్రారంభం విద్య రంగ అభివృద్ధికి

□స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం: చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి..



కామారెడ్డి నవంబర్, 5 (జనంసాక్షి)

కామారెడ్డి పట్టణంలోని 35వ వార్డులో SCSచారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించారు. శ్రీమతి భారతి సహకారంతో నిర్మించిన ఈ పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమె విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రూ.22 లక్షలతో నూతన భవనాన్ని నిర్మించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించిన భారతి, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు, కౌన్సిలర్లు వినోద్, రాజు పాటిల్, మాధవి, టీపీఓ దేవరాజు, డీఈఓ మల్లికార్జున్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో రూ.22 లక్షల వ్యయంతో
నూతన పాఠశాల ప్రారంభం



కామారెడ్డి నవంబర్, 5 (జనంసాక్షి)

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో శ్రీమతి భారతి ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, పాఠశాల భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యారంగ అభివృద్ధికి ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పాఠశాలలకు సహకారం అందించడం అభినందనీయమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.సుమారు రూ.22 లక్షల వ్యయంతో పాఠశాల భవనాన్ని నిర్మించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించిన శ్రీమతి భారతికి, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని చైర్పర్సన్ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కాసార్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు, కౌన్సిలర్లు వినోద రాజు పాటిల్, మాధవి, టీపీఓ దేవరాజు, డీఈఓ మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడల్లో విజ్ఞాన జ్యోతి విద్యార్థుల విజయభేరి

9 బహుమతులు కైవసం చేసుకున్న విద్యార్థిలు

కమ్మర్‌పల్లి నవంబర్ 05(జనంసాక్షి)

మండల స్థాయి క్రీడల్లో విజ్ఞాన జ్యోతి విద్యార్థులు విజయభేరి 2026-27 సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన ఎస్ జి ఎఫ్ కమ్మర్‌పల్లి మండల స్థాయి క్రీడల్లో 9 బహుమతులు కైవసం చేసుకున్నట్టు విజ్ఞాన జ్యోతి కరస్పాండెంట్ గుండోజి దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుండోజి దేవేందర్ మాట్లాడుతూ మండల స్థాయి క్రీడల్లో తమ పాఠశాలలో విద్యార్థులు మార్చ్ ఫస్ట్ లో ప్రథమ స్థానం,జూనియర్ బాలికల వాలీబాల్ లో ప్రథమ స్థానం,సబ్ జూనియర్ బాలికల వాలీబాల్ లో ప్రథమ స్థానం,సబ్ జూనియర్ బాలుర వాలీబాల్ లో ప్రథమ స్థానం, జూనియర్ బాలుర వాలీబాల్ లో ద్వితీయ స్థానం, జూనియర్ బాలికలను కోకో, కబడ్డీలో తృతీయ స్థానంలో నాలుగు బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని క్రీడల ద్వారా కూడా ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చు అని విద్యార్థులకు సూచించారు. ఈ విజయల వెనకాల పిఈటి దాత్రిక బాల కుమార్ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇవ్వడంతో ఆటలో మెలకువలతో క్రీడల్లో విజయం సాధించడం జరిగిందని ఆయను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.సౌమ్య మా ట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన క్రీడను పెంచుకొని ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని సూచించారు.



ఆటలతో ఆత్మవిశ్వాసం,ఆరోగ్యం,స్నేహ భావన, మానసిక ప్రశాంత కలుగుతాయని తెలిపారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో జిల్లా,రాష్ట్రస్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల అభ్యాసనంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

పిల్లల చదువుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ఇంటి వద్ద అనుకూల వాతావరణం కల్పించాలి: యం.రాజ గంగారెడ్డి

భిక్కనూరు నవంబర్ 05 (జనంసాక్షి)

భిక్కనూరు మండల కేంద్రంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి యం. రాజ్ గంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని అంతేకాకుండా ముఖ్యంగా ఇంట్లో పిల్లల అభ్యాసానికి తల్లిదండ్రుల సహకారంతో ప్రతిరోజు పిల్లలు చదువుకోవడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తూ ప్రశాంతమైన వాతావరణం ఇంట్లో కల్పించాలని సూచించారు. టీవీ మొబైల్ ఫోన్ వంటి వాటికి పిల్లలను దూరంగా ఉంచి చదువుపై ప్రత్యేక దృష్టి పెడుతూ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు ప్రతిరోజు కనీసం పది నిమిషాల పాటు పిల్లలతో చదువు, పాఠశాల విషయాలపై మాట్లాడాలని వారు ఎదుర్కొంటున్న సందేహాలను ఓపిగ్గా విని పరిష్కరించేందుకు తల్లిదండ్రుల సహకారంతో పిల్లలు సాధించిన చిన్న చిన్న విజయాలను సేతం గుర్తించి వారిని అభినందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం కలిగేలా ప్రోత్సహించాలని వివరించారు. విద్యార్థుల కచ్చితంగా ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ సహకారం ఎంతో అవసరం అని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇంటి సహకారంతో నిరంతర అభ్యాసం కలిసినప్పుడే విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల సహకారం తో పాటు తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమని ఈసందర్భంగా వివరించారు.



22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలి

లేకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం : సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ హెచ్చరిక



సిరికొండ, నవంబర్ 05 జనం సాక్షి:

22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించి, పోడు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎఐఐఆ) సిరికొండ, ధర్పల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిరికొండ మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టి, తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా పేద ప్రజలు తమ ఆధీనంలో ఉన్న భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే అటవీ శాఖ అధికారులు ఆయా భూముల విషయంలో నోటీసులు జారీ చేస్తూ పేద రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అటవీ శాఖ అధికారుల వేధింపులను నిలిపివేయాలని, 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించి పేద రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. సిరికొండ, గడ్కోల్, హుస్సేన్‌నగర్, రావుట్ల, రామచంద్రపల్లి, నడిమితండా, జంగిలోడి తండా, మెట్టుతండా, పందిమడుగు, తాటిపల్లి, చినిగాల తదితర గ్రామాల్లో పోడు భూముల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఈ సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతులకు పట్టాలు ఇచ్చిందని, ప్రస్తుతం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ఆ పట్టాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ మూడేళ్లు గడిచి పోయాయని, కనీసం మిగిలిన రెండేళ్లలోనైనా పోడు రైతుల సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆర్. రమేష్, ఎఐఐఆ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు బి. కిషన్, ప్రధాన కార్యదర్శి ఆర్. దామోదర్, ఎఐఐఆ జిల్లా కోశాధికారి ఎం. లింబాద్రి, డివిజన్ నాయకులు బి. సర్పంచ్, ఎం. పందరి, మండల నాయకులు గ్యామ గంగారాం, పి. ఎల్లయ్య, సి.హెచ్. రాంచందర్, జె. బాల్‌రెడ్డి, ఎం. సాయిరెడ్డి, జంగల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆర్.జి-1 & 2 జట్టు విజయం

యైటింక్లైన్ కాలనీ నవంబర్ 5 (జనంసాక్షి) : సింగరేణి సంస్థ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగుండం-1 ఏరియాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో రెండు రోజులుగా హోరాహోరీగా సాగిన కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు గురువారం ఉత్కంఠభరితంగా ముగిశాయి. ఫైనల్ పోరులో ఆర్.జి-1 ఉ 2 జట్టు సత్తా చాటి విజేతగా నిలిచింది.పోటీల్లో సింగరేణి పరిధిలోని మొత్తం ఆరు జట్లు పాల్గొన్నాయి. ప్రారంభం నుంచి నువ్వా.. నేనా.. అన్నట్లుగా సాగిన మ్యాచ్‌ల్లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. చివరకు ఫైనల్‌కు చేరుకున్న ఆర్.జి-1 & 2, బెల్లంపల్లి ఉ మందమర్రి జట్లు టైటిల్ కోసం తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆర్.జి-1 ఉ 2 జట్టు ఆధిపత్యం ప్రదర్శిస్తూ 2-0 గోల్స్ తేడాతో బెల్లంపల్లి ఉ మందమర్రి జట్టును ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది.



ఫైనల్ అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఆర్.జి-1 జీఎం లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేత ఆర్.జి-1 ఉ 2 జట్టుతో పాటు రన్నరప్ బెల్లంపల్లి ఉ మందమర్రి జట్టుకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాంచీలో జరగనున్న కోల్ ఇండియా స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. విజేత జట్టు క్రీడాకారులను ఆర్.జి-1 జీఎం లలిత్ కుమార్, ఆర్.జి-2 జీఎం లక్ష్మీపతి గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. రెండు రోజుల పాటు క్రీడా అభిమానులను అలరించిన ఈ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ గా గాంధారి హనుమంత్ రెడ్డి నియామకం

ఎడపల్లి, నవంబర్ 5 (జనంసాక్షి) :



ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ గా కూర్నపల్లి గ్రామానికి చెందిన గాంధారి హన్మంత్ రెడ్డినీ నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు అడపల్లి సహకార సంఘం చైర్మన్ గాంధారి హన్మంత్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లుగా దేరడి లావణ్య, కాట్నపల్లి రాజా గౌడ్, పుప్పాల పెద్దలు, కొండ్ర గంగామణి, ఎలందుల స్వరాజ్ గౌడ్, లంబడి సరిచాంద్, ఎర్ర అబ్బయ్య, రామన్నగారి నరేందర్ రెడ్డి, బాలా గౌడ్, ఎక్కులూరి శివరాం ప్రసాద్, తూట్కూరు దమ్మారెడ్డి, అయిటి సాయిరెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు దీపావళి పండుగ అనంతరం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నూతన చైర్మన్ గాంధారి హన్మంత్ రెడ్డి స్పష్టం చేశారు.

కాకతీయ నగర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కామారెడ్డి నవంబర్ 5 (జనంసాక్షి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాకతీయ నగర్ లో పేకాట ఆడుతున్నఆరుగురు వెంకట రాయుళ్ల గురువారం రాత్రి పట్టివేత.. రూ.1.40 లక్షల నగదు, స్కూటీ స్వాధీనం కాకతీయ నగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో దేవునిపల్లి పోలీసులు బుధవారం రాత్రి దాడి నిర్వహించారు. దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై ఆకస్మికంగా రైడ్ చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.1,40,000 నగదు, ఒక స్కూటీతో పాటు పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిసింది.పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దేవనపల్లి పోలీసులు హెచ్చరించారు.



ధర్మశాల నిర్మాణానికి గంగపుత్రుల ఆర్థిక సహాయం

ఎడపల్లి, నవంబర్ 5 (జనంసాక్షి) :

ఎడపల్లి మండల కేంద్రంలో వీర హనుమాన్ ధర్మశాల నిర్మాణానికి గ్రామానికి చెందిన గంగపుత్రులు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు ధర్మశాల పిల్లర్ పుట్టింగ్ లకు అవసరమయ్యే ఐరన్ ను లక్ష 18 వేల రూపాయలతో కొనుగోలు చేసి ధర్మశాల నిర్మాణ కమిటీ అధ్యక్షులు మచ్చార్ గంగాధర్ కు అందించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మచ్చార్ గంగాధర్ మాట్లాడుతూ, ధర్మశాల నిర్మాణానికి గంగపుత్రులు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఇలాగే గ్రామస్తులు తమకు తోచిన సహాయం అందిస్తే వీర హనుమాన్ ధర్మశాల నిర్మాణం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తవుతుందని ఇందుకు గ్రామస్తులు సహకరించాలని ఉపసర్పంచ్ మచ్చార్ గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ప్రతినిధులు గంగాధర్, హనుమంతు, సూపర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు విప్లవోద్యమంలో అసువులు బాసిన యోధులందరికీ విప్లవ జోహార్లు: బి. మల్లేష్

బోధన్, నవంబర్ 5 (జనంసాక్షి) :

భారత దేశ కమ్యూనిస్టు వందేళ్ల ఉద్యమంలో దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం, దోపిడి పీడనల నుండి విముక్తి కోసం, భూమి, భుక్తి విముక్తి కోసం ఎందరో పోరాడి అమరులైన వారందరికీ వారందరికీ విప్లవ జోహార్లని వారి ఆశయాల సాధనకై పోరాడటమే వారికి నిజమైన నివాళులని సీ పీ ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ అన్నారు. సీ పీ ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ రాష్ట్ర కమిటీ నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు అమరుల సంస్మరణ సభలు జరపాలని ఇచ్చిన పిలుపు లో భాగంగా గురువారం నాడు బోధన్ పట్టణంలోని పాన్ గల్లీలో అమరుల సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. మొదట వారి చిత్రపటాలకు పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న), కామ్రేడ్ దివికే అన్న కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న, రాయల చంద్రశేఖర్, నిజామాబాద్ జిల్లా వాసులు కామ్రేడ్ ఎల్లన్న, కామ్రేడ్ కిరణ్ కుమార్, కామ్రేడ్ శావులం సాయన్న, కామ్రేడ్ అంజక్క, కామ్రేడ్ వినోద,కామ్రేడ్ పడాల రాములు ఇలా ఎందరో అమరులయ్యారని ఇంకా రాష్ట్ర దేశవ్యాప్తంగా ఎందరో ఉద్యమ కారులు ఈ దేశం కోసం దేశంలోని పేద ప్రజల కోసం, బడుగు బలహీన జనుల కోసం, కార్మిక కర్షకుల హక్కుల కోసం, విద్యార్థి, యువజన, మహిళల కోసం ఉద్యమ పోరాటాలలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని వారందరికీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. వారిని స్మరించుకోవడం అంటే వారు చేసిన పోరాటాల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకై పోరాటాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి.సీతారాం, ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, ఐజఅఎ బోధన్ పట్టణ నాయకులు ఎం డి ఇర్షాద్, బొంతల సాయిలు, సుల్తాన్ సాయిలు, శ్రీను, సత్యనారాయణ, గంగాధర్ ఎల్.గంగామని,పడాల లక్ష్మి, దేవ్ బాయి , లింగామని, సావిత్రి, పార్వతి తదితరులు పాల్గొన్నారు



దీపావళి వేడుకల్లో అప్రమత్తతే అసలైన భద్రత.

బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి!

కామారెడ్డి నవంబర్,5 (జనంసాక్షి)

జిల్లా అగ్నిమాపక అధికారి సారంగి సందన్న మరియు అగ్నిమాపక కేంద్రాధికారి సంపంగి రాజేశం ప్రజలంతా సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని .. అగ్నిప్రమాదాలు, ప్రమాదకర ఘటనలకు తావివ్వకూడదని సూచనలిస్తూ..దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాద నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బాణసంచా కాల్చే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. నాణ్యమైన, లైసెన్స్ పొందిన దుకాణాల్లో విక్రయించే బాణసంచాను మాత్రమే కొనుగోలు చేయాలి. బాణసంచాను ఇంట్లో కాకుండా బహిరంగ ప్రదేశాల్లో, జనసంచారం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కాల్చాలి.బాణసంచా కాల్చే సమయంలో పత్తి దుస్తులు ధరించడం మంచిది. పాదరక్షలు తప్పనిసరిగా ఉపయోగించాలి. బాణసంచా కాల్చే ప్రదేశంలో నీటి బకెట్లు, ఇసుక, ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచుకోవాలి. టపాసులను వెలిగించడానికి పొడవైన అగ్గిపుల్లలు లేదా స్పార్క్లర్లను ఉపయోగించాలి. టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణలో పిల్లలు ఉండాలి. రాకెట్లు, ఇతర బాణసంచా కాల్చే సమయంలో సమీపంలో విద్యుత్ తీగలు, చెట్లు, భవనాలు లేకుండా చూసుకోవాలి. కాల్చిన టపాసుల అవశేషాలను పూర్తిగా చల్లారిన తర్వాతే తొలగించాలని తెలిపారు.అదేవిధంగా బాణసంచా కాల్చేటప్పుడు కొన్ని పనులకు పూర్తిగా దూరంగా ఉండాలి. చేతిలో టపాసులు పట్టుకుని కాల్చకూడదు. వెలగని టపాసుల వద్దకు వెంటనే వెళ్లకూడదు. ఒకసారి వెలిగించి పేలని బాణసంచాను మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదు. టపాసులను జేబుల్లో పెట్టుకోవడం, వాటిని విసరడం, ఇతరులపైకి విసరడం చేయకూడదు. మద్యం సేవించి బాణసంచా కాల్చకూడదు. రోడ్లు, ఇరుకైన ప్రదేశాలు, వాహనాల సమీపంలో టపాసులు కాల్చకూడదు. బాణసంచాను ఇళ్లలో, వంటగదుల్లో, గ్యాస్ సిలిండర్ల సమీపంలో నిల్వ చేయకూడదు.పిల్లలకు పెద్దలు బాణసంచా కాల్చే విధానంపై అవగాహన కల్పించాలి. ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లాలి. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక శాఖకు 101 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని వెల్లడించారు.ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అగ్నిప్రమాద నివారణ నియమాలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరి అప్రమత్తతతో ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి సారంగి సందన్న మరియు అగ్నిమాపక కేంద్రాధికారి సంపంగి రాజేశం ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ తగు సూచనలను తెలియజేయడం జరిగింది.







రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

తడగొండ, అనంతపల్లిల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం :చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి, నవంబర్ 05 (జనంసాక్షి)

రైతన్నల సంక్షేమానికి, పేద ప్రజల ఆర్థిక భరోసాకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. గురువారం ఆయన బోయినపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా తడగొండ, అనంతపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బోయినపల్లిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 112 మంది లబ్ధిదారులకు రూ. 65.62 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్‌ను పొందాలని పిలుపునిచ్చారు.



కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తూకం, గన్నీ బ్యాగులు, రవాణా విషయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తున్నామని, అలాగే అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తోందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి శ్రమిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షరీఫ్ మోహియోద్దీన్, వ్యవసాయ అధికారిని ప్రణతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ చైర్మన్లు, నాయకులు, రైతులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వార్డు సభ్యుల ఫోరం పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, కమాన్ పూర్ మండల అధ్యక్షునికి ఘన సన్మానం

కమాన్ పూర్, నవంబర్ 05, (జనంసాక్షి) :

ఇటీవల నూతనంగా ఎన్నికైన పెద్దపల్లి జిల్లా వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జ్ తప్పట్ల మోహన్, కమాన్ పూర్ మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు ఇరుగురాల పరమేశ్వర్ లను అభినందిస్తూ కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివారాహస్వామి దేవస్థానం ప్రాంగణంలో గురువారం పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సభ్యురాలు ఇరుగురాల భాగ్యలక్ష్మి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జగిత్యాల రైల్వే లైన్ కు చొరవ చూపాలి

బి ఆర్ ఎస్ నాయకులు.మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పత్తి పాక వెంకటేశ్



వెల్గటూర్,నవంబర్ 5(జనంసాక్షి)

పెద్దపెల్లి,జగిత్యాల జిల్లా మద్యలో ప్రముఖ ధేవాలయాలు పర్యాటక కేంద్రాలు నెలకొని ఉన్నాయి. శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల పార్వతి కోటేశ్వర స్వామి ఆలయం , గూడెం సత్యనారాయణ స్వామి దేవాలయం గోదావరి నది సమీపంలో, ధర్మపురి నరసింహ స్వామి ఆలయం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం దగ్గరగా ఉన్నందున దైవ దర్శనం కోరకు భక్తుల సౌకర్యార్థం నూతన రైల్వే లైను మంజూరు చేయాలని కేంద్ర ప్రభత్వానికి బి ఆర్ ఎస్ నాయకులు పత్తి పాక వెంకటేశ్ విజ్ఞప్తి చేశారు గోదావరి పుష్కరాల సమయంలో, మహా శివ రాత్రి సందర్భంగా కొన్ని కోట్ల మంది భక్తులు దర్శనం చేసుకుంటారు కావున ఈ ప్రాంత ఎంపీలు బండి సంజయ్ కుమార్,గడ్డం వంశీ కృష్ణ,ధర్మపురి అరవింద్ భారత రైల్వే శాఖామంత్రి అశ్విని వైష్ణవ్ ద్రుష్టి కి తీసుకెళ్ళి ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నూతన రైల్వే లైన్ మంజూరుకు కృషి చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన వంతు సహాకారం అందించాలని కోరారు.

పెద్దపల్లి బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా జంగపెల్లి అజయ్



కమాన్ పూర్, నవంబర్ 05,(జనంసాక్షి) :

పెద్దపల్లి బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చాతరాజు రమేష్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు జంగపెల్లి అజయ్ ను ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. చిన్నప్పటి నుంచే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్వయంసేవక్ గా, విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన అజయ్, దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ భావాలు, సమాజ సేవ అనే విలువలతో స్ఫూర్తి పొంది బీజేపీలో అంచెలంచెలుగా ఎదిగారు. అజయ్ నిర్వహించిన బాధ్యతలు..

ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్, ఏబీవీపీ నాయకుడు, కమాన్ పూర్ గ్రామ బీజేపీ అధ్యక్షుడు, కమాన్ పూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా రెండు సార్లు, పెద్దపల్లి జిల్లా బీజేవైఎం జిల్లా కార్యదర్శి, కమాన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ.. నాకు బాధ్యత రావడానికి సహకరించిన పెద్దపల్లి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చ గిరి రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి, పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, పెద్దపల్లి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చాతరాజు రమేష్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నానని, దీనిని పదవిగా మాత్రమే కాకుండా బీసీ సమాజ అభ్యున్నతికి, బీసీల హక్కుల పరిరక్షణకు, యువతకు అవకాశాల కల్పనకు, సామాజిక న్యాయం కోసం పనిచేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేస్తానని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

బిజెపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి పరామర్శ



కమాన్ పూర్, నవంబర్ 05, (జనంసాక్షి): పెద్దపల్లి బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి కమాన్ పూర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ మండల బీజేపీ ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ తమ్ముడు కొమ్ము సతీష్ ఇటీవల హైదరాబాద్ లో గుండెపోటుతో మరణించడంతో, వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి, శ్రీనివాస్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్, బీజేపీ జిల్లా నాయకులు మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నినో ప్రభావంపై స్కై స్కూల్ విద్యార్థుల అవగాహన ర్యాలీ

నీటి పాదుపు, చెట్ల పెంపకంతోనే వాతావరణ మార్పులకు అడ్డుకట్ట..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (జనంసాక్షి)

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేములవాడలోని స్కై స్కూల్ విద్యార్థులు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుండి చెక్కపల్లి బస్టాండ్ మీదుగా కోరుట్ల బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ మార్పులు,వాటి దుష్పరిణామాలపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గడం, నీటి ఎద్దడి వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.నీటిని అవసరమైన మేరకే వినియోగించాలని, ఆహార పదార్థాలను వృథా చేయరాదని, ఉష్ణోగ్రతల పెరుగుదలను నియంత్రించేందుకు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని విద్యార్థులు నినదించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జీవన విధానంలో మార్పులు చేసుకోవాలని, ప్రకృతి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత పాఠశాల కరెస్పాండెంట్ మహేష్ సందేశమిచ్చారు. చిన్నారులు పర్యావరణ పరిరక్షణపై చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. విద్యార్థుల అవగాహన ర్యాలీ పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపల్ జమున, తులసిరామ్,శైలజ, దివ్య, హర్షిత, కావేరి, మమత, సౌందర్య, అంజలి, మయూరి, త్రివేణి, మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.

వరి కొయ్య కాళ్లు కాల్చావద్దు

నేల ఆరోగ్యాని కాపాడండి

కథలాపూర్ నవంబర్ 5 (జనం సాక్షి)



కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో గురువారం రోజున" కేతా బచావో అభియాన్"

కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కే.యోగిత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ఫ్యాక్స్ చైర్మన్ గడ్డం స్వామి రెడ్డి గ్రామ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో వ్యవసాయ అధికారి యోగిత మాట్లాడుతూ వరి కొయ్య కాళ్ళు కాల్చినట్లయితే భూమిలోని సూక్ష్మజీవులు నశించి నేలసారం దెబ్బతింటుందని తద్వారా భవిష్యత్తు మన తరాలకు మనం ఆరోగ్యవంతమైన నేలను అందించలేమని తెలియజేశారు. రైతులు ఎవరు వరి కొయ్యలను భూమిలోని కాల్చకుండా కలియ దున్ని ఎరువుగా మార్చాలని సూచించడం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారుల మేరకు పోయిన యాసంగి పంట కాలానికి సంబంధించి అధికారుల సూచనల మేరకు ఏనుగు పల్లె గంగారెడ్డి అనే రైతు కొయ్య కాళ్ళు కాల్చకుండా నెల లోనే కలియ దున్ని మురుగనిచ్చి ఆ తర్వాత అతను జైశ్రీరామ్ అనే సన్నాఫ్ వడ్ల నారు పోసుకొని వేయడం జరిగింది ఆ పంటను ఇప్పటికీ ఎటువంటి పురుగు గానీ తెగులు గాని ఆశించలేదు ఆ పంట కూడా చాలా ఆరోగ్యంగా ఉంది గొలుసులో గింజలు కూడా చాలా రావడం జరిగింది ఒక ఎకరంలో 30 క్వింటల్ వరకు దిగుబడి రావచ్చని రైతు అంచనా వేయడం జరిగింది కాబట్టి రైతులు వారి గడ్డి భూమిలోనే కలియ దున్నీ పంట ఆరోగ్యాన్ని కాపాడాలని ఆ రైతు మండల పరిధిలోని ప్రజలకు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరీష్, ఉపసర్పంచ్ కమ్మంపెల్లి గంగపోచయ్య, రైతులు పుండ్ర జనార్దన్ రెడ్డి పురుకుటపు శ్రీనివాస్, ముస్కు శ్రీనివాస్ రెడ్డి,తలరి మోహన్,బోడ మాధవరెడ్డి,జావుడి సంతోష్, బద్దం తిరుపతి రెడ్డి, గుగులోత్ చిన్నయ్య మరియు ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

పైలాన్ కారణంగా అనేక ప్రమాదాలు

కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్తఫా..

గోదావరిఖని, జనంసాక్షి :

స్థానిక లేబర్ కోర్ట్ సమీపంలో పైలాన్ ను కూల్చి వేయలేదని, దాన్ని అంబేద్కర్ పార్కులో పెట్టడం కోసమే తరలించడం జరిగిందని కార్పొరేషన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్తఫా, కార్పొరేటర్ గట్ల రమేష్ స్పష్టం చేశారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన పైలాన్ కారణంగా అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, దాన్ని దృష్టిలో పెట్టుకొనే పైలాన్ ను తరలించడం జరిగిందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కూలిపోవడానికి వారం రోజుల ముందు హుటా హుటానా పైలాన్ ను ఏర్పాటు చేశారని, దాని మీద ఉన్న ఏ ఒక్క అభివృద్ధి పనిని చేపట్టలేదని ఆరోపించారు.



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కోట్లాది రూపాయల నిధులతో రామగుండంలో చేపట్టిన అభివృద్ధి పనులు టిఆర్ఎస్ నాయకులకు కనిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విలేకరుల సమావేశంలో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య

డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులకు ఘన సత్కారం

శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి) :



శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 10వ తేదీ నుంచి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఎస్ జీ ఎఫ్ ఐ అండర్ -19 క్రికెట్ పోటీలకు అకాడమీ విద్యార్థి పుటుకం సాయి చరణ్ ఎంపికయ్యాడు. అదేవిధంగా, ఎస్ జీఎఫ్ఐ అండర్ -19 ఆర్చరీ భారత విభాగంలో అకాడమీ విద్యార్థులు షేరి తరుణ్, గౌతరే విష్ణు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ముగ్గురు విద్యార్థులు తమ క్రీడా ప్రతిభతో సంస్థకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నేడు శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, సెక్రటరీ ఎం. సాయి చైతన్య రెడ్డి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల డీన్ వి. జగన్మోహన్ రెడ్డి, శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపాల్ పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి ఎంపికైన విద్యార్థులను ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అకాడమీ అందిస్తున్న శిక్షణకు, ప్రోత్సాహానికి నిదర్శనమని, రాబోయే పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విజయానికి కృషి చేసిన కోచ్‌లు, అధ్యాపకులు, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.

సిరికొండ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు వికాస్‌రావును కలిసిన సర్పంచ్ రవి

కథలాపూర్ నవంబర్ 5 (జనంసాక్షి): కథలాపూర్ మండలం సిరికొండ గ్రామం లోని వివిధ అభివృద్ధి పనుల కొరకై వేములవాడ నియోజకవర్గ బిజెపి చెన్నమనేని వికాస్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన సిరికొండ గ్రామ సర్పంచ్ మూదాం రవి శానుకూలం గా స్పందించిన వికాస్ రావ్ సర్పంచ్ తో పాటు వారి వెంట బీజేపి కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్,కాసోజి ప్రతాప్,ముంజ వెంకటేష్, ఆరే శివ కుమార్,గుర్రాల లింబాద్రి ఉన్నారు.



బీజేపీ - మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్



గోదావరిఖని, జనంసాక్షి :

స్థానిక ఎన్టీపీసీ పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కమ్యూనిస్టు విప్లవోద్యమ అమరవీరుల సంస్మరణ సభను పార్టీ జిల్లా నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ విప్లవోద్యమ చరిత్రలో ప్రజల విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం పేదలు, రైతులు, కార్మికులు, కూలీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ప్రాణాలర్పించిన కమ్యూనిస్టు విప్లవ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.1967 నక్సల్బరీ ఉద్యమం నుంచి శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో సాగిన విప్లవోద్యమాల్లో ఎందరో విప్లవకారులు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, కులవివక్ష, పీడనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తూ పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు.మోడీ నాయకత్వంలోని బీజేపీ పాలన దేశ ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, రాజ్యాంగ హక్కులకు సవాలుగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం, కార్మికుల హక్కులను బలహీనపరిచే కార్మిక చట్టాల మార్పులు, రైతాంగ సమస్యలను నిర్లక్ష్యం చేయడం, నిరుద్యోగం, ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవితాలు భారంగా మారాయని అన్నారు.

మతం పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ ప్రశ్నించే గొంతుకలను అణచివేసే విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

విప్లవోద్యమాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా ఉద్యమాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనేక నిర్బంధాలు, దాడులు, అణచివేతలను ఎదుర్కొంటూ ప్రజల హక్కుల కోసం పోరాడిన అమరవీరుల ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని అన్నారు.అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, వారు కలలుగన్న దోపిడీ, అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం బీజేపీ మోడీ ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల పాలనకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు గూడూరి వైకుంఠం, ఈసంపల్లి రాజేందర్, ఆడెపు శంకర్, మార్తా రామన్న, కోడిపుంజుల లక్ష్మి, ధర్మాజీ నరసయ్య, తీగుట్ల రాములు కులువల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు

ప్రజ్ఞాభారతి పాటల పోటీలలో ప్రథమ బహుమతి

ప్రజ్ఞాభారతి వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ ప్రాంతాలలో ప్రతిభా పోటీల నిర్వహణ

పాటల పోటీలలో ప్రథమ బహుమతి, ప్రోత్సాహక బహుమతి

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి) :

ప్రతిభాపాటవ పోటీలలో పాల్గొనడం అదృష్టంగా భావించాలని అందులో అవకాశం వచ్చినట్లయితే సామర్థ్యాన్ని, ప్రతిభను నిరూపించుకోవాలని విజయం వైపు అడుగులు వేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ప్రజ్ఞాభారతి పాటల పోటీలలో ప్రథమ బహుమతి రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. పాటల పోటీలలో పాల్గొనడం ద్వారా ఉల్లాసం కలుగుతుందని, ప్రత్యేక గుర్తింపు వస్తుందని వారు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజ్ఞాభారతి వారు అనేక పోటీలను నిర్వహిస్తున్నందని ప్రధానంగా వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నాయని వారిలో దేశభక్తిని పెంపొందిస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. పాడిన పాటలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, చక్కగా పాడిన వాటికి బహుమతులు వస్తాయని వారు చెప్పారు. ఈ క్రమంలో పాఠశాలకు చెందినటువంటి ఎ. అభిరామ్,10వ తరగతి అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ప్రథమ బహుమతిని గెలుచుకున్నాడని చెప్పారు. అదేవిధంగా వి.శ్రీనిధి, పదో తరగతి, ప్రోత్సాహక బహుమతి గెలుచుకున్నదని చెప్పారు. పాటల పోటీలలో పాల్గొనడం ద్వారా ఉల్లాసం కలుగుతుందని, ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజ్ఞాభారతి వారు అనేక పోటీలను నిర్వహిస్తున్నందని దేశం పట్ల స్ఫూర్తిని పెంపొందిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. ప్రధానంగా వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నాయని వారిలో దేశభక్తిని పెంపొందిస్తున్నాయని, ప్రధానంగా విషయ పరిజ్ఞానం పెరుగుతుందని పాటల ద్వారా గుర్తింపు పొందగలుగుతామని, వివిధ సందర్భాలలో నిర్వహించేటువంటి పోటీలో పాల్గొనేందుకు ఆస్కారం ఉంటుందని వారు చెప్పారు. పాడిన పాటలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని బహుమతులు వస్తాయని వారు చెప్పారు. విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సింగరేణి ఫుట్‌బాల్ పోటీలు

ఆర్జీ-1, 2 సంయుక్త జట్టు విజేత



గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ (జేవిన్ఎన్) స్టేడియంలో డబ్ల్యూపిఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ గురువారం వైభవంగా ముగిసింది. సింగరేణి పరిధిలోని 11 ఏరియాల జట్లు హోరాహోరీగా తలపడిన ఈ పోటీలు ఫైనల్ మ్యాచ్‌లో ఆర్జీ-1, ఆర్జీ-2 సంయుక్త జట్టు విజేతగా నిలవగా, మందమర్రి, బెల్లంపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు వేడుకలకు రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.?ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక స్థైర్యాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సింగరేణిలోని 40 వేల మంది ఉద్యోగులకు ప్రతినిధులుగా నిలిచి క్రీడాకారులు అద్భుత ప్రతిభ చాటారని కొనియాడారు. సంస్థ సీఎండీ బుద్ధప్రకాష్, డైరెక్టర్ గౌతం పొట్రు క్రీడలను విశేషంగా ప్రోత్సహిస్తూ అవసరమైన నిధులు, వసతులు సమకూరుస్తున్నారని గుర్తుచేశారు. పనిలో ఎంత నిబద్ధతతో ఉంటామో, ఆటల్లోనూ అదే ఉత్సాహాన్ని చూపాలని, ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని సంస్థ పతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, క్వాలిటీ జీఎం వెంకటరమణ, సేఫ్టీ జీఎం మల్లయ్య, రెస్క్యూ జీఎం శ్రీనివాసరెడ్డి, ఎస్వో టు జీఎం చంద్రశేఖర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీనివాస్, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు క్రాంతి కుమార్, మల్లేష్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, సేవా ప్రతినిధులు బీనాసింగ్, రజిత, మణి, భాస్కరి, లేడీస్ క్లబ్ కార్యదర్శి శిరీష, అధికారులు చిలుక శ్రీనివాస్, గీతేందర్ సింగ్, వరప్రసాద్, కుమారస్వామి, శ్రావణ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు నరేందర్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్, పోసనెట్టి, గాండ్ల రాజయ్య, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ రిఫరీలు విజయ్‌కుమార్, రేవంత్, వంశీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రావుపల్లిలో మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్‌కు ఘన సన్మానం

ఇల్లంతకుంట నవంబర్ 05 (జనంసాక్షి)
ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో గురువారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్‌తో పాటు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు మల్యాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి బొల్లవేణి అజయ్‌లను శాలువాలతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దారవేణి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు తోటపెల్లి లక్ష్మీనారాయణ, పయ్యావుల ఎల్లయ్య, మల్లయ్య, ఐలయ్య, తిరుపతి, బీరయ్య, మల్లయ్య, నాగరాజు, ప్రశాంత్, జిల్లా నాయకుడు నూనె శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్

సైక్లింగ్ జోనల్ లీగ్ పోటీలు

జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి తగరపు శంకర్



గోదావరిఖని, జనంసాక్షి :
అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్' జోనల్ లీగ్ పోటీలు హైదరాబాదు లో జరగనున్నట్లు పెద్దపెల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తగరపు శంకర్ తెలిపారు.ఈ నెల 16.11.2026 నుండి 17.11.2026 వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం(ఎస్ఏటీజీఎస్) సైక్లింగ్ పోటీలు వెలోడ్రోమ్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సి ఎఫ్ ఐ), 'ఖేలో ఇండియా' (ఎస్ ఏ ఐ) సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ద్వారా 'అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ జోనల్ లీగ్ (ట్రాక్)' నిర్వహించబడుతోందనీ తగరపు శంకర్ వివరించారు. ఇది మహిళా ఎలైట్, జూనియర్ బాలికలు, సబ్-జూనియర్ బాలికల విభాగాలకు వర్తిస్తుందనీ, సైక్లింగ్‌లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం ... ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ పోటీల నిర్వహణలో చేపడుతుందని అన్నారు.ఈ ప్రతిష్టాత్మక 'ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్' నిర్వహణ మహిళల్లో సైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి, యువ బాలికలు సైక్లింగ్ క్రీడలో రాణించడమే మా ఆర్గనైజేషన్ ప్రధాన లక్ష్యమని తగర శంకర్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఈ సైకిల్ పోటీలో పాల్గొనదలచిన ఆసక్తిగల బాలికలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, పోటీలో పాల్గొనేటప్పుడు సైకిల్ కూడా అసోసియేషన్ ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. అయితే క్రీడాకారులు స్పోర్ట్స్ యూనిఫామ్ మాత్రం తీసుకోవాలని సూచించారు. ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా యువ బాలికల క్రీడాకారులు ఈనెల 9 వ తేదీ లోపు పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. సెల్ నంబర్ : 7981141744, 9032762247 నంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు . క్రీడాకారులు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తగరపు శంకర్ కోరారు.

వీణవంకలో చెక్‌డ్యామ్‌లను సందర్శించిన బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి

వీణవంక నవంబర్ 5 (జనంసాక్షి)
వీణవంక మండలంలో చెక్‌డ్యామ్‌ల పునఃనిర్మాణంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. గురువారం రోజున వీణవంక మండలంలో మండల బిజెపి శ్రేణులతో కలిసి మండలంలోని కోర్కల్,లక్ష్మక్క పల్లి చెక్ డ్యాం ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... వర్షపు నీటిని ఒడిసిపట్టి,భూగర్భ జలాలను పెంపొందించాల్సిన చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని ప్రభుత్వాలు పూర్తిగా గాలికి వదిలేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడ చెక్ డ్యామ్‌ల పునఃనిర్మాణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని,ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ కూడా అదే బాటలో పయనిస్తూ రైతుల ప్రయోజనాలను విస్మరిస్తోందని విమర్శించారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించి , తాగునీరుకు,పశువులకు నీటి కొరత లేకుండా ప్రజలందరికీ ఎంతో అవసరమైన ఇక్కడి చెక్ డ్యామ్ల పునర్నిర్మాణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. ఐదేళ్లయిన చెక్ డ్యామ్ ల పున నిర్మాణానికి విముక్తి కలగడం లేదని,గత బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ కు ఈ విషయంలోఉన్న చిత్తశుద్ధి ఏంటో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ముఖ్యంగా హుజురాబాద్ నియోజవర్గంలో వీణవంక మండలానికి చెందిన స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంకలోనే చెక్ డ్యామ్‌ల పునఃనిర్మాణాల విషయాన్ని గాలికి వదిలేసారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి గెలిచి మూడేళ్లయిన చెక్ డ్యాముల పునఃనిర్మాణంలో విషయంలో ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధిగా ఉండి సొంత మండలంలో అవసరమైన ప్రాంతాల్లో చెక్ డ్యామ్‌లు పున నిర్మించాలనే ఆలోచన ఎమ్మెల్యేకు లేకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎన్నికల హామీలు,రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.మండలంలోని కోర్కల్,లక్ష్మక్కపల్లి గ్రామాల్లో రైతుల సౌలభ్యం కోసం వెంటనే చెక్ డ్యామ్‌ల పునఃనిర్మాణాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం,ఇరిగేషన్ అధికారులు స్పందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, లేనియెడల రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బత్తిని నరేష్,



నరసింహ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమల గణపతి,టంగుటూరి రాజ్ కుమార్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు జిల్లా కార్యదర్శి,సంపత్ రావు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ వినోద్ కుమార్, హుజురాబాద్ జమ్మికుంట రూరల్ పట్టణ ఇల్లందకుంట అధ్యక్షులు బైరెడ్డి రమణ రెడ్డి,తోడ్పాటు రాజు,పారిపెల్లి కొండాల్ రెడ్డి,మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,ముత్యాల రవీందర్, శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి, పెద్ది మల్లారెడ్డి,ఎనగంటి శ్రీనివాస్, సర్పంచులు దాట్ల వీరస్వామి కొలిపాక రజిత శ్రీనివాస్,తనుకు సందీప్ చొప్పరి సారమ్మ సారయ్య, హరికృష్ణ,ఎల్లగౌడ్ కర్రె నాని,అప్పని కొమురయ్య,పుప్పాల రోజా రాములు, రమణ రెడ్డి,సమ్మయ్య,వర్కుల్ రాజు,అర్షం శ్రీనివాస్,స్వామి వెంకటేశ్వర్లు అశోక్ కోలిపాక వెంకటేష్, లింగారెడ్డి,అనిల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పైలాన్ తరలింపుపై బీఆర్ఎస్ నేతల తీరు అభ్యంతరకరం

ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన పనులను అడ్డుకోవడం సరికాదు: కాంగ్రెస్ నాయకులు



యైటింక్ లైన్ కాలనీ (జనంసాక్షి)నవంబర్ 5:
రామగుండం నియోజకవర్గంలో ముగ్గురు బీఆర్ఎస్ నాయకుల బాధ్యతారాహిత్య ప్రవర్తనకు బుధవారం జరిగిన సంఘటన నిదర్శనమని ఎయిట్ ఇంక్లైన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఎయిట్ ఇంక్లైన్ కాలనీ ప్రెస్ భవన్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోదావరిఖని కోర్టు చౌరస్తాలోని పైలాన్‌ను ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మరో ప్రాంతానికి తరలించే క్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, వేల హరీష్ రెడ్డి, కౌశిక్ హరి వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని విమర్శించారు. పైలాన్ తరలింపు పనుల్లో విధులు నిర్వహిస్తున్న క్రేన్ ఆపరేటర్‌పై దురుసుగా ప్రవర్తించడం, పోలీసుల సమక్షంలో అసభ్య పదజాలంతో దూషించడం, కొట్టడం వంటి చర్యలకు పాల్పడటం సరికాదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన వారు విధులు నిర్వహిస్తున్న కార్మికుల పట్ల ఇలాంటి ప్రవర్తనకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల భద్రతను పక్కనపెట్టి వ్యవహరించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజల సంక్షేమం, భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న చర్యలను రాజకీయ కక్షతో విమర్శించడం సరికాదన్నారు. అభివృద్ధి, ప్రజా భద్రత అంశాల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, నాయకులు జక్కుల దామోదర్, అనుము స్వరూప రాములు, బండ రమేష్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, గడ్డం తిరుపతి గౌడ్, ఇరికి మహేష్, మార్క రాజు, మేకల అజయ్, పరకాల ప్రశాంత్, మోతుకు అవినాష్, పూజారి రాకేష్, బొల్లం రాజు, భాదె ధోని, శ్రీనివాస్, మారం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్గు ఎర్రన్నకు ఘన నివాళి

మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 జనం సాక్షి:
40 సంవత్సరాలుగా కమ్యూనిస్టు ఉద్యమంలో, రైతు కూలీ సంఘం పోరాటాలలో కీలకంగా పాల్గొన్న అగ్గు ఎర్రన్న గురువారం అనారోగ్యంతో వైద్యం పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో హఠాత్తుగా మరణించారు. ఆయన మృతికి సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, నూడా చైర్మన్ కేశ వేణు, వివిధ కమ్యూనిస్ట్ పార్టీల నాయకులు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు, కార్మిక, యువజన సంఘాల నాయకులు, అరుణోదయ సంస్థ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కూర్మ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఎర్రన్న గారు గ్రామంలో ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరించేవారు. ప్రతి ఒక్కరి నోట్లో నాలుకలాగా ఉండే వ్యక్తి. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాడారు. ఆయన లాంటి నాయకుడిని కోల్పోవడం ఉద్యమానికి తీరని లోటు" అని అన్నారు.హఠాత్తుగా ఆయన మరణించడంతో గ్రామంలో చిన్న పిల్లవాడి నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ శోక సంద్రంలో మునిగిపోయారని తెలిపారు. "చనిపోయిన ఇతరులకు చూపువై, మెడికల్ విద్యార్థులకు ప్రయోగ పాఠమైన" ఎర్రన్న ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఎర్రన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని నాయకులు పేర్కొన్నారు.మోపాల్ గ్రామంలోని తన ఇంటి వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచారు. లయన్స్ క్లబ్ ద్వారా తన కండ్లను ఇతరులకు చూపు కావాలనే ఆశయంతో కండ్లను సేకరించారు. ఇంటి వద్ద సభ నిర్వహించారు. అనంతరం మోపాల్ గ్రామం నుండి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ గా వెళ్ళి అక్కడ ప్రభుత్వ మెడికల్ కాలేజీ కి ఆయన భౌతిక కాయాన్ని అందజేశారు.

పెంటాకుర్దు సహకార సంఘం చైర్మన్ గా మద్దినేని శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



బోధన్, నవంబర్ 5 (జనంసాక్షి) :
బోధన్ మండలం పెంటాఖుర్ద్ సహకార సంఘం చైర్మన్ గా మద్దినేని శ్రీనివాసరావు గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. మాజీ చైర్మన్ అమర్నాథ్ బాబు బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డికి సొసైటీ పాలకవర్గం తరపున చైర్ పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ పాలకవర్గానికి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, చిట్టెపు కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యమ నేత శివసాయి పటేల్, సంఘ సీఈవో రవుఫ్, గ్రామ పెద్దలు అన్వర్, సర్పంచులు గైని వెంకటేష్, రాధిక వేములపల్లి సుబ్బారావు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ బస్తీ దవాఖానలో ఆశా కార్యకర్తలకు సమగ్ర శిక్షణ



బోధన్, నవంబర్ 5 (జనంసాక్షి) :
బోధన్ బస్తీ దవాఖానలో గురువారం సాలూర, పెగడపల్లి, బోధన్ అర్బన్ ప్రాంతాలకు చెందిన ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీమ్ డా. అంజనా ఈ సమావేశాన్ని నిర్వహించి ఆశా కార్యకర్తలకు ఆశా సపోర్టివ్ సూపర్విజన్‌తో పాటు సమగ్ర శిక్షణ అందించారు. ఈ శిక్షణలో మాతా శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన కార్యక్రమం, అసంక్రమిత వ్యాధుల నివారణ మరియు నియంత్రణ కార్యక్రమం, కాలానుగుణ వ్యాధులపై అవగాహన, నివారణ చర్యలు మరియు ఇతర ప్రజారోగ్య కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి గర్భిణీని ముందుగానే గుర్తించి, గర్భధారణ ప్రారంభ దశలోనే ఏఎన్సీ నమోదు చేయాలని, వారికి అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుతూ సుఖ ప్రసవం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, కాలానుగుణ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎన్సిడిల గుర్తింపు మరియు సంబంధిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ బృందం, బోధన్ ఉప వైద్యాధికారి కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

రైతులు ఆందోళన చెందొద్దు.. కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా సహకార అధికారి రామ్‌మోహన్



సదాశివనగర్ నవంబర్ 5 (జనంసాక్షి):
జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా సహకార అధికారి రామ్‌మోహన్ భరోసా ఇచ్చారు. గురువారం అడ్లూర్ ఎల్లారెడ్డి సహకార సంఘం పరిధిలోని అడ్లూర్ ఎల్లారెడ్డి, పోసానిపేట్, రామారెడ్డి, ఉప్పల్‌వాయి, మర్కల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతాన్ని తనిఖీ చేయడంతో పాటు రైతులకు కల్పించిన సౌకర్యాలు, కొనుగోళ్ల నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఏడు రకాల వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున అదనపు మద్దతు ధర అందించనున్నట్లు తెలిపారు.అడ్లూర్ ఎల్లారెడ్డి సహకార సంఘం పరిధిలో మొత్తం 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి నగేశ్, అడ్లూర్ ఎల్లారెడ్డి సహకార సంఘం కార్యదర్శి లింగమూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విప్లవ విద్యార్థి ఉద్యమాల ఊపిరి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్

పిడిఎస్యూ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో భారీ ర్యాలీ



బోధన్, నవంబర్ 5 (జనంసాక్షి) :
విప్లవ విద్యార్థి ఉద్యమాల ఊపిరి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ అన్నారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏళ్ల అమరత్వ స్ఫూర్తి ర్యాలీ బోధన్ పట్టణంలో శక్కర్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. గౌతం కుమార్ జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ, ఫ్రెంచ్ విద్యార్థుల తిరుగుబాటు , నక్సల్బరీ శ్రీకాకుళ ఉద్యమ పోరాటాల వెల్లువలో ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్భవించిన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్ర ఉన్న విద్యార్థి ఉద్యమాన్ని కామ్రేడ్ జార్జ్ రెడ్డి వారసత్వాన్ని జంపాలా చంద్రశేఖర్ ప్రసాద్ భుజాన వేసుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంఘ నిర్మాణాన్ని చేశారని, విద్యారంగ సమస్యలు హక్కుల కోసం పోరాటం చేశారని ,సమానతలు లేని సమాజం కోసం ,శాస్త్రీయ సాధన కోసం ఉద్యమించాడని , పాలకులు ఎమర్జెన్సీ కాలంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను హతమార్చారని , ఆయన మరణించి 50 ఏండ్ల గడిచిన ఆయన ఆశయాలు ఇంకా సజీవంగా ఉన్నాయని అన్నారు. నేడు దేశంలో విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టు మిట్టడుతున్నారని , ఢిల్లీ బీహార్ లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల జెన్ జీ ఉద్యమాలు ఉవ్వెత్తున నడుస్తున్నాయని, ప్రశ్నించే గొంతులపై ఆనాడు నేడు పాలకులు నిర్బంధం నిరంతరం కొనసాగిస్తున్నారని , నిర్బంధాలను ఎదుర్కొంటూ 50 ఏండ్ల విద్యార్థి ఉద్యమంలో విద్యా రంగంలో అనేక మార్పులు జరిగాయని , కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పిడిఎస్యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ ప్రజాస్వామిక హక్కులను కలరాస్తూ విధించి చీకటి పలను ఆనాడు ఇందిరా కాంగ్రెస్ కొనసాగిస్తూ నిర్బంధాన్ని ప్రయోగించి పిడిఎస్ నిర్మాత జంపాల ప్రసాదును టీచర్ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్యను విజయవాడలో పట్టుకొని ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా చీకటి గండ లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల జెన్ జీ ఉద్యమాలు ఉవ్వెత్తున నడుస్తున్నాయని, ప్రశ్నించే గొంతులపై ఆనాడు నేడు పాలకులు నిర్బంధం నిరంతరం కొనసాగిస్తున్నారని , నిర్బంధాలను ఎదుర్కొంటూ 50 ఏండ్ల విద్యార్థి ఉద్యమంలో విద్యా రంగంలో అనేక మార్పులు జరిగాయని , కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పిడిఎస్యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ ప్రజాస్వామిక హక్కులను కలరాస్తూ విధించి చీకటి పలను ఆనాడు ఇందిరా కాంగ్రెస్ కొనసాగిస్తూ నిర్బంధాన్ని ప్రయోగించి పిడిఎస్ నిర్మాత జంపాల ప్రసాదును టీచర్ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్యను విజయవాడలో పట్టుకొని ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా చీకటి గండ లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల జెన్ జీ ఉద్యమాలు ఉవ్వెత్తున నడుస్తున్నాయని, ప్రశ్నించే గొంతులపై ఆనాడు నేడు పాలకులు నిర్బంధం నిరంతరం కొనసాగిస్తున్నారని , నిర్బంధాలను ఎదుర్కొంటూ 50 ఏండ్ల విద్యార్థి ఉద్యమంలో విద్యా రంగంలో అనేక మార్పులు జరిగాయని , కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పిడిఎస్యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ ప్రజాస్వామిక హక్కులను కలరాస్తూ విధించి చీకటి పలను ఆనాడు ఇందిరా కాంగ్రెస్ కొనసాగిస్తూ నిర్బంధాన్ని ప్రయోగించి పిడిఎస్ నిర్మాత జంపాల ప్రసాదును టీచర్ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్యను విజయవాడలో పట్టుకొని ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా చీకటి గండ అడవుల్లో కాల్చివేశారని వారి హత్యను ఖండిస్తూ దేశవ్యాప్తంగా పెద్ద ఉద్యమం విస్తరించిందని వారు పేర్కొన్నారు జంపాల ప్రసాద్ లాంటి త్యాగజీవి మన బోధన్ ఎత్తుండా గ్రామానికి చెందిన వారు కావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు వారి ఆశయ సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం శాస్త్రీయ విద్యాసాధన కోసం సమానమైన విద్య కోసం విద్యార్థులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు పాలకులు మారిన వారి విధానాలు మారలేవని వారి ఎండగట్టారు పాలకులు అనుసరిస్తున్న విధానాలపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్, సహాయ కార్యదర్శి ప్రిన్స్,కోశాధికారి సాయినాథ్,జిల్లా కమిటీ సభ్యులు పవన్,భవాని, ఆకాష్, హరి కృష్ణ మరియు పి డి ఎస్ యూ నాయకులు హనుమంత్ రెడ్డి, శ్రీకర్, సచిన్, వర(ప్రసాద్, పుష్పలత, భాను తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలమట్టాలపై క్షేత్రస్థాయి శిక్షణ : హాజరైన డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు



బోధన్, నవంబర్ 5 (జనంసాక్షి) :
బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామ పంచాయతీలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో భూగర్భ జలమట్టాల పరీక్షపై క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా పంచాయతీ కార్యదర్శులకు భూగర్భ జలమట్టాలను పరీక్షించే విధానంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా స్టాటిక్ వాటర్ లెవెల్, పంపింగ్ లెవెల్, రికవరీ లెవెల్ మరియు నీటి లభ్యత (యీల్డ్) పరీక్షించే విధానాలను ప్రాక్టికల్‌గా వివరించారు. అనంతరం పెగడపల్లి రైతు వేదికలో జలశ్రీ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి, చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిరచన సుదర్శన్, ఉపసర్పంచ్ షబ్బీర్, బోధన్ డివిజన్‌కు చెందిన ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు మరియు వాటర్‌మెన్లు పాల్గొన్నారు.





ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను 70 శాతానికి పెంచాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజల్లో నమ్మకం పెరిగేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు.

– జాతీయస్థాయి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాకు ప్రథమ స్థానం : జాతీయస్థాయిలో ఎయిడ్స్ సురక్షిత కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా జిల్లాకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు సంబంధిత వైద్య సిబ్బందిని అభినందించారు. జాతీయస్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన వైద్య సిబ్బంది కృషిని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, సంబంధిత వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనాథ్

- అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :

ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యం విక్రయించాలని, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనాథ్ స్పష్టం చేశారు.గురువారం పెద్దపల్లి పట్టణంలోని కూనారం రోడ్డులో ఉన్న శ్రీ సాయి సూపర్ మార్కెట్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి సంబంధిత సూపర్ మార్కెట్‌పై కేసు నమోదు చేశారు.అదేవిధంగా కూనారం రోడ్డులోని ఏజీ మార్ట్ సూపర్ మార్కెట్‌లో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించి బియ్యం విక్రయ ధరలను పరిశీలించారు.ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలు ఇవే..తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బ్యాగ్ ప్యాక్ బియ్యానికి కిలో చొప్పున నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలు ఈ విధంగా ఉన్నాయి.బీపీటీ / కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ. 66, ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ. 74, హెచ్ఎంటీ / జేఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ. 79 చొప్పున విక్రయించాలి.ఈ ధరలకు మించి బియ్యం విక్రయించరాదని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలిపారు. ప్రతి సూపర్ మార్కెట్,బియ్యం విక్రయ కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలను వినియోగదారులకు స్పష్టంగా కనిపించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలుబియ్యం కృత్రిమ కొరత సృష్టించడం, ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కె. శ్రీనాథ్ హెచ్చరించారు.వినియోగదారులు కూడా బియ్యం కొనుగోలు సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పరిశీలించాలని సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రఘువీర్ సింగ్, డీటీ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో 64 ఉద్యోగాల భర్తీకి నవంబర్ 10న జాబ్ మేళా

- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

- సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టుల భర్తీ

పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :



పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల నవంబర్ 10వ తేదీ మంగళవారం రోజున జాబ్ మేళా నిర్వహించనున్నట్లు లిజిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్‌లి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తు, గది నంబర్ 233, పెద్దకల్వల, పెద్దపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 64 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిలో 60 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు, 4 ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయని తెలిపారు.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులకు ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా డిప్లొమా అర్హత కలిగి ఉండాలని, ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులకు బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్హత తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ ఉద్యోగాలకు పురుషులు, మహిళలు ఇద్దరూ అర్హులని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000 నుంచి రూ.18,000 వరకు జీతంతో పాటు (టి ఎ డి ఎ) ఇన్సెంటివ్స్ అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు పెద్దపల్లి జిల్లా పరిధిలోనే పని ప్రదేశం ఉంటుందని వెల్లడించారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు నవంబర్ 10వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ / రెజ్యూమ్, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ ఆధార్ కార్డు జిరాక్స్,అనుభవ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని జాబ్ మేళాకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ

- గడ్డం శ్యాం ప్రసాద్. జిల్లా ఉద్యానవన అధికారి

పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వారి ఆదేశాల మేరకు, రానున్న యాసంగి 2026-27 సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు పంటల సాగులో తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలని, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ అవసరాలకు నీటి సరఫరా ఉండకపోవచ్చని, కేవలం తాగునీటి అవసరాలకే నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో రైతులు భూములను బీడుగా ఉంచడం లేదా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను,ముఖ్యంగా తక్కువ నీటి అవసరం కలిగిన కూరగాయల పంటలను సాగు చేయడం ద్వారా నీటిని ఆదా చేసుకోవాలని సూచించారు.రైతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో లిలినేషనల్ సీడ్స్ కార్పొరేషన్ (ఎన్ ఎస్ సి)లిలి ద్వారా ఉచితంగా కూరగాయల విత్తన కిట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఒక్కో కిట్‌లో ఏడు రకాల కూరగాయల విత్తనాలు ఉంటాయని, ఈ విత్తనాలు 10 గుంటల విస్తీర్ణంలో సాగు చేసుకోవడానికి సరిపోతాయని, ఒక్కో కిట్ విలువ సుమారు రూ.1,000 ఉంటుందని పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,తమ వివరాలను సంబంధిత మండల ఉద్యానవన అధికారులు లేదా ఉద్యానవన విస్తరణ అధికారులకు అందజేయాలని జిల్లా ఉద్యానవన అధికారి కోరారు.

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాల విద్యార్థి యశ్వంత్ ఎంపిక

సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) :



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శామీర్ పేట్ లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో తెలంగాణ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ-2026 పోటీలలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి టి. యశ్వంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ కె. సునీల్ కుమార్ తెలిపారు.మహారాష్ట్రలోని అమరావతి వేదికగా డిసెంబర్ 16 నుండి 19 వరకు జరగనున్న జాతీయ స్థాయి (ఎస్ జి ఎఫ్ అండర్-19) ఆర్చరీ పోటీలలో యశ్వంత్ తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించి పాల్గొననున్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి యశ్వంత్‌ను కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సి.హెచ్. ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. యశ్వంత్ తన అద్భుతమైన ప్రతిభతో కళాశాలకు,మన ప్రాంతానికి ఎంతో గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా పతకం సాధించి, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థి యశ్వంత్‌ను అభినందించి,జాతీయ పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు.

400 కిలోమీటర్ల సైకిల్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన బీఆర్ఎస్ బృందానికి ఘనంగా సన్మానం

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి లిమనోహర్ రెడ్డి

పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :

మేడిగడ్డ బ్యారేజి నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు సుమారు 400 కిలోమీటర్ల సైకిల్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి పెద్దపల్లికి చేరుకున్న బీఆర్ఎస్ పార్టీ సైకిల్ యాత్ర బృందానికి పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లిదాసరిలి లిమనోహర్ రెడ్డి తన స్వగృహంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సైకిల్ యాత్ర ఉప్పు రాజ్ కుమార్ బృంద సభ్యులైన కాశీపాక వాసు, సురేష్, లక్ష్మణ్‌లకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు లిదాసరిలి లిప్రశాంత్ రెడ్డి లి కూడా పాల్గొని యాత్ర బృంద సభ్యులను అభినందించారు. తెలంగాణ ఆత్మగౌరవం, రైతుల సంక్షేమం, ప్రజా ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు సుమారు 400 కిలోమీటర్ల మేర చేపట్టిన ఈ సైకిల్ యాత్ర విజయవంతంగా పూర్తిచేయడం అభినందనీయమని దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలనే సంకల్పం, రైతుల పట్ల ఉన్న నిబద్ధత, ఉద్యమ స్ఫూర్తికి ఈ యాత్ర నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, ఓదెల నాయకులు,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు గుణపతి, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కొయ్యడ సతీష్, సురేష్, పుదరి చంద్రశేఖర్, పెంచల శ్రీధర్,ముత్యాల రాజయ్య, గుర్రాల శ్రీను,గోపి,శ్రీనివాస్,నాగరాజు,మధు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- జిల్లాలో ప్రతిపాదించిన 311 ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- సన్న ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్
- రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించవద్దు
- ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :

ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీ రాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో సంబంధిత అధికారులతో నిర్వహించిన ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, ధాన్యం సేకరణ,రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిపాదించిన 311 ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని,కొనుగోళ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర లభించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.సన్న ధాన్యం పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు.ఈ విషయాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులకు ప్రభుత్వ మద్దతు ధర, బోనస్‌పై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సన్న ధాన్యం పండించిన రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధరతో పాటు బోనస్ పొందేలా ప్రోత్సహించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేరకు గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని,వాటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ,కూర్చునే సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయాలని,ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు సంబంధిత రశీదులు అందించాలని, కొనుగోలు వివరాలను యాప్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని,అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం కొనుగోళ్లతో సంబంధం ఉన్న సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధిని ఓర్వలేకే ఎంపీ వంశీకృష్ణపై కుట్రపూరిత విమర్శలు

-నేతకాని మహర్ సంఘం,సమతా సైనిక్ దళ్ నాయకులు

పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం వంశీకృష్ణపై రాజకీయ దురుద్దేశంతో కొందరు వ్యక్తులు చేస్తున్న నిరాధార ఆరోపణలను, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నేతకాని మహర్ సేవా సంఘం,సమతా సైనిక్ దళ్ నాయకులు స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం స్వామి నేతకాని,వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మడి కుమార్,సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం నగేష్,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మౌల్కర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూఎంపీగా గెలిచిన నాటి నుంచి వంశీకృష్ణ నియోజకవర్గ ప్రగతికి విశేషంగా కృషి చేస్తున్నారని వారు తెలిపారు.మంచిర్యాలలో నేతకాని భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి కోటి రూపాయల నిధులు కేటాయించారని గుర్తుచేశారు.గెజిట్‌లో నేతాని అని తప్పుగా ఉన్న పదాన్ని నేతకాని గా సవరించేందుకు రాష్ట్ర,కేంద్ర గెజిట్లలో ఆయన తీవ్ర కృషి చేస్తున్నారని వివరించారు.వారి తండ్రి రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సైతం నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో పోరాడుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో బసంత్ నగర్ విమానాశ్రయం,రామగిరి ఖిల్లా అభివృద్ధి,ఆర్ఎఫ్ఎల్ వంటి కీలక అంశాలపై ఎంపీ వంశీకృష్ణ కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని కొనియాడారు.బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాల్సిన కొందరు దళితులు,అగ్రకుల శక్తుల అడుగులకు మడుగులొత్తుతూ ఎంపీ వంశీకృష్ణపై సేగ్గం రాజేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితుల మధ్య చిచ్చుపెట్టేందుకు ఇలాంటి చౌకబార వ్యక్తులతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా కుట్రపూరిత విమర్శలు,సంస్కారహీనమైన భాషను మానుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు సోదరి తిరుపతి, ఉపాధ్యక్షులు కొత్తపల్లి గంగేష్,జాడి రాజేష్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోమస శ్రీకాంత్,కోశాధికారి దుర్గం చరణ్ దాస్, సీనియర్ నాయకులు సల్లూరి కిష్టయ్య, నాయకురాళ్లు జాడి కల,సేగ్గం చంద్రమ్మ, గవ్వల అనితలతో పాటు పలు దళిత సంఘాల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్



పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :

హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపు నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా పెద్దపల్లిలో తెలంగాణ ఉద్యమకారులను అడ్డుకుని, ముందస్తుగా అరెస్టు చేయడాన్ని జేఎన్టీయూహెచ్ జేఏసి స్టేట్ కన్వీనర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా ఇంచార్జి,ఆకుల స్వామి వివేక్ పటేల్, తెలంగాణ ఉద్యమకారుడు కోమటిపల్లి రాజేందర్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సాధన కోసం కేసులను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన ప్రభుత్వం, వారి ఆందోళనలను అణచివేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పెద్దపల్లి

పోలీస్ స్టేషన్లో ముందస్తుగా నిర్బంధించడం ద్వారా వారి నిరసన హక్కును అడ్డుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

– తెలంగాణ ఉద్యమకారుల ఆరు ప్రధాన డిమాండ్లు : తెలంగాణ ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలి. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు నెలవారీ పెన్షన్లు అందించాలి.ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి ఇల్లు మంజూరు చేయాలి. రైళ్లు, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ పాసులు జారీ చేయాలి.ప్రతి ఉద్యమకారుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.ప్రతి ఉద్యమకారుడి కుటుంబానికి రూ. 20 లక్షల వరకు వర్తించే ఆరోగ్య బీమా కార్డులు అందించాలి.

– ముందస్తు అరెస్టయిన ఉద్యమకారులు : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా ఇంచార్జి, ఆకుల స్వామి వివేక్ పటేల్,కోమటిపల్లి రాజేందర్, దాసరి సతీశ్, వెంకటేశ్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.



నూతన పాలకవర్గాలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రైతుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలంలో పర్యటించిన ఆయన కొలనూరులో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి, రూ. 10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనానికి =ప్రారంభోత్సవం చేశారు.అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ అభినందన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడాలని, ధాన్యం కొనుగోళ్ల మద్దతు ధరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం, విద్య, సాగునీరు, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో నూతన పాలకవర్గాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు చేపూరి గంగాధర్, బొమ్మన భాస్కరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు షేక్ ఫిరోజ్ ఫాష, గొట్టె రుక్మిణి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బోయిన దేవరాజు, పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, ఫ్యాక్స్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, సీఈఓ కేశవులు, సిబ్బంది, గ్రామస్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి , విద్యార్థులకు నాణ్యమైన సరుకులతో పాటు ఫుడ్ సౌకర్యం

- సర్పంచ్ వేల్పుల రేవతి

ధర్మపురి,నవంబర్ 05(జనంసాక్షి) :

ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కమిటీ సభ్యులందరూ కలిసి ఫుడ్ సరుకులను పరిశీలించారు. అందులో భాగంగా 6 నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలమృతం కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సారాధ్యంలో నాణ్యమైన సరుకులతో పాటు విద్య పరంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు ఎర్ర రాజు భాయ్, హెచ్ఎం తిరుపతి,ప్రైమరీ స్కూల్ చైర్మన్ జుంజుపల్లి అనురాధ, ఆశ వర్కర్ దాసరి సరోజన,గర్భవతులు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞానం సమాజ మార్పునకు సాధనం కావాలి

- సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యశ్వంత్ సింగ్

రామడుగు(జనంసాక్షి):



న్యాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కేవలం న్యాయవాద వృత్తికి పరిమితం కాకుండా, సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయం అందించే సామాజిక బాధ్యతను కూడా స్వీకరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్ అన్నారు. న్యాయ విజ్ఞానాన్ని ప్రజల హక్కుల పరిరక్షణకు, సమాజం లో సమానత్వం, న్యాయ స్థాపనకు వినియోగించాలని పిలుపునిచ్చారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం (నవంబర్ 9) సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కిమ్స్ లా కాలేజ్ విద్యార్థులకు గురువారం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ముందస్తుగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ అనుమతితో, కార్యదర్శి యశ్వంత్ సింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వపు హక్కును, ఆర్టికల్ 39–ం సమాన అవకాశాలతో న్యాయం అందించేందుకు ఉచిత న్యాయ సహాయాన్ని నిర్దేశిస్తున్నాయని వివరించారు. న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టం – 1987 ద్వారా అర్హులైన పౌరులకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు, కోర్టుల్లో న్యాయవాది సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. నల్సా, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవాధికార సంస్థల విధులు, లోక్ అదాలత్‌లు, మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారంపై వివరించారు.న్యాయ విజ్ఞానాన్ని సమాజంలోని బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు వినియోగిస్తామని, న్యాయ చైతన్యాన్ని ప్రజల్లో విస్తరింపజేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలనే రాజ్యాంగ ఆశయ సాధనలో న్యాయ విద్యార్థులు భాగస్వాములు కావాలని, న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేసే సామాజిక న్యాయ దూతలుగా ఎదగాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్ కోరారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నవీన్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ఏ.కిరణ్ కుమార్, సిహెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు, కొమురయ్య, వెంకటస్వామి, కిషన్, వంశీ కృష్ణ,కీర్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



మియాపూర్‌లో ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం

సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) :

మండలంలోని మియాపూర్ గ్రామంలో కేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో రవితేజ,వ్యవసాయ శాస్త్రవేత్త డా.వెంకన్న పాల్గొని గ్రామ రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఈవో రవితేజ మాట్లాడుతూ, రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని,పంటల సాగులో శాస్త్రీయ విధానాలను పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సూచనలు,సలహాలను రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.వ్యవసాయ శాస్త్రవేత్త డా.వెంకన్న మాట్లాడుతూ,నేల ఆరోగ్యం పంటల దిగుబడికి ఎంతో కీలకమని తెలిపారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, నేలలో ఉన్న పోషకాలు,వాటి లోపాలను గుర్తించాలని సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని వివరించారు.నేలలో సేంద్రియ కర్బనం పెంచేందుకు సేంద్రియ ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగించాలని,రసాయన ఎరువులను అవసరానికి మించి వాడకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

లీగల్ ఒపీనియన్ రావాలి కమిషనర్ రమేష్



సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) : అక్రమ ఇంటి నెంబర్ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ టి రమేష్ స్పందించారు.లీగల్ ఒపీనియన్ రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి వ్యవహారం తాను కమిషనర్ గా ఉండగా జరగలేదని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికుడు మృతి..

కోనరావుపేట(జనంసాక్షి):

రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికుడు మృతి చెందిన సంఘటన కొనరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన కూర జలంధర్(58) అనే కార్మికుడు బుధవారం చేపల విక్రయానికి వీర్నపల్లి మండల కేంద్రానికి వెళ్ళాడు. అక్కడ నుండి తిరిగి వస్తుండగా కారు ఢీకొని గాయాలయ్యాయి వెంటనే ఆయనను హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతునికి భార్య వజ్రమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షుడు కూర బాబు కోరారు.

నేడు యువ నేత నల్ల జన్మదిన వేడుకలు

- గత 20 సంవత్సరాలుగా నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు

- గ్రామ గ్రామాన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) :



సామాజిక సేవకులు యువనేత నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు నేడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. బిజెపి రాష్ట్ర నేత మనోహర్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా నల్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నల్ల మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామాలకు సుపరిచితులు. ముఖ్యంగా యూత్ ఫాలోయింగ్ ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. నేడు యువత పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామాలలో నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు. నల్ల మనోహర్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు తీవ్ర కృషి చేస్తామని యువత స్పష్టం చేస్తున్నారు.

రైతులు మద్దతు ధర పొందేందుకే కొనుగోలు కేంద్రాలు

- సన్న వడ్లకు 500 రూపాయల బోనస్

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) :

ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు తమ ధాన్యానికి మద్దతు ధరను పొందేందుకు విధిగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి, గొల్లపల్లి,సాంబయ్యపల్లి,దుబ్బపల్లి,ఐతరాజుపల్లి,గ్రామాలలో ఐకెపి,సింగల్ విండో లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన పంటను అధిక ధర వస్తే ఇతరులకు సైతం విక్రయించు కోవచ్చునని ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.వడ్ల కొనుగోలు తో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించి రైతులకు అండగా నిలుస్తున్నారని వివరించారు. రానున్న వేసవి కాలంలో రైతులు ఎవరు వరి పంటలు వేయవద్దని భూగర్భ జలాలు అడుగంటి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులందరూ గమనించి ఆరు తడి పంటలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, సింగిల్ విండో ఉపాధ్యక్షులు బండారి రమేష్,సర్పంచులు దీకొండ భూమేష్ కుమార్,జూపల్లి తిరుమల్రావు,చిన్నయ్య, డైరెక్టర్లు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా సంఘాలు, గ్రామస్తులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



అక్రమ ఇంటి నెంబర్ను రద్దు చేయండి

- మున్సిపల్ కార్యాలయం ముందు బాధితుల ధర్నా

- దరఖాస్తు చేసి ఆరు నెలలు

- పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం

- జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలి

- మాకు న్యాయం చేయండి

సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) :



మా రేకుల షెడ్డు కు ప్రజా ప్రతినిధి తన అధికారం, పలుకుబడి ఉపయోగించి అక్రమ ఇంటి నెంబర్ తో పాటు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించాడని,వెంటనే అక్రమ ఇంటి నెంబర్ను రద్దుచేసి మాకు న్యాయం చేయాలని, ఆరు నెలలుగా ఫిర్యాదు చేసిన ఫలితం లేదని జిల్లా కలెక్టర్ చొరవ చూపించాలని సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే సుల్తానాబాద్ మున్సిపల్ పూసాల రోడ్డుకు చెందిన గరిగే శోభారాణి శ్రీనివాస్,గరిగే తిరుమల,సాహిత్ సౌమ్య, గాజుల పోచం సరోజన, గ రిగే సృజన్ తదితరులు సర్వేనెంబర్ 948 రు లో మా మామగారైన కీర్తిశేషులు గరిగే మధురయ్య 33 గుంటల భూమిని కొనుగోలు చేశారని, గత కొంతకాలంగా పశువులకొట్టంగా వాడుకుంటూ, ఉండగా, 2007 సంవత్సరంలో పట్టణానికి చెందిన రెండవ వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు, తన బావ మరిది దొడ్ల శ్రీనివాస్ పేరు మీద 12 గుంటలు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించగా, ఇట్టి విషయంపై మేము కోర్టును 2012లో ఆశ్రయించగా 2014 సంవత్సరంలో కోర్టు తీర్పు మాకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు.తిరిగి 2021 సంవత్సరంలో గాజుల రాజమల్లు అదే స్థలాన్ని నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి మా యొక్క పశువుల షెడ్డుపై మున్సిపల్ కార్యాలయం నుండి తన అధికారాన్ని ఉపయోగించి ఇంటి నంబరు తీసుకున్నాడని ఆరోపించారు. తిరిగి గాజుల రాజమల్లు సతీమణి గాజుల రాజ్యలక్ష్మి మున్సిపల్ చైర్మన్గా ఉన్న సమయంలో,తన కుమారుడు గాజుల హరీష్ పేరుపై నాలుగు గుంటలు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు.ఇట్టి విషయం తెలుసుకొని మేము ఆరు నెలల క్రితం మున్సిపల్ కార్యాలయంలో అక్రమ ఇంటి నెంబర్ను రద్దు చేయాలని దరఖాస్తు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు.ఆరు నెలలు గడిచిన మాకు న్యాయం జరగకపోవడంతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇప్పటికైనా అక్రమంగా తీసుకున్న ఇంటి నెంబర్ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.బాధితులు మున్సిపల్ కమిషనర్ రావాలంటూ నినాదాలు చేయడంతో స్పందించి ధర్నా వద్దకు మున్సిపల్ కమిషనర్ టి రమేష్ విచ్చేసి బాధితులతో మాట్లాడారు.లీగల్ ఒపీనియన్ వచ్చిన తర్వాత చర్యలు చేపట్టుతామని తెలిపారు.న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని బాధితులు తెలిపారు.జిల్లా కలెక్టర్ చొరవ చూపి, అక్రమ ఇంటి నెంబర్ వెంటనే రద్దుచేసి మాకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.

వికారాబాద్ జిల్లాలో సీఎం మూడు రోజుల పర్యటన

- 7, 8, 9 తేదీల్లో సీఎం కొడంగల్ కార్యక్రమాలు
- 9,100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభం
- రైతులు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు



వికారాబాద్ జిల్లా బ్యూరో/ కొడంగల్ నవంబర్5 (జనం సాక్షి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు రూ.9,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

నవంబర్ 7వ తేదీ (శనివారం)

సీఎం రేవంత్ రెడ్డి ఉదయం 10 గంటల తర్వాత గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11 గంటలకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట చేరుకుంటారు.

- ఉదయం 11.10 గంటలకు హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రదర్శన స్టాళ్లను సందర్శిస్తారు.
- మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. ఒంటి గంట నుంచి 2 గంటల వరకు పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు.
- మధ్యాహ్నం 3 గంటలకు హకీంపేట నుంచి రోడ్డు మార్గంలో కొడంగల్ నివాసానికి బయలుదేరుతారు. రాత్రి కొడంగల్‌లో బస చేస్తారు.

నవంబర్ 8వ తేదీ (ఆదివారం)

- ఉదయం 9.15 గంటలకు కొడంగల్ నివాసం నుంచి బయలుదేరి హకీంపేట చేరుకుంటారు.
- 9.30 నుంచి 10.20 గంటల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారు.
- 10.20 గంటలకు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు.
- ఉదయం 10.30 కు లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన.
- ఉదయం 10.45 కు హకీంపేటలో రూ.4 కోట్లతో నాట్కో సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభిస్తారు.
- ఉదయం 11 కు రూ.2.35 కోట్లతో నిర్మించిన హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు.
- ఉదయం 11.30 గంటలకు బొంరాస్‌పేటలో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను, 11.45 గంటలకు రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు.
- మధ్యాహ్నం 12.15 గంటలకు కొడంగల్‌లో రూ.3.80 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.
- మధ్యాహ్నం 12.45 గంటలకు దుద్యాలలో రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను, 1.15 గంటలకు రూ.12 కోట్లతో నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు.
- మధ్యాహ్నం 1.40 గంటలకు కోస్గి మండలం నాచారం గ్రామంలో రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు--2కు శంకుస్థాపన చేస్తారు. ఈ రహదారిని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వద్ద జాతీయ రహదారి 167ఎన్ వరకు నిర్మించనున్నారు.
- మధ్యాహ్నం 2 గంటలకు కోస్గిలో రూ.6 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు.
- మధ్యాహ్నం 2.45 గంటలకు దౌల్తాబాద్ మండలం బాలంపేటలో రూ.2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు.
- మధ్యాహ్నం 3.30 గంటలకు దౌల్తాబాద్‌లో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభిస్తారు. అనంతరం కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు.



రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులు

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మొత్తం రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలో కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వరకు రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు--2, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ.1,410 కోట్లతో 223 కొత్త, అసంపూర్తి బీటీ రహదారుల పనులు, రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్‌ఐఎస్ రెండో దశ పనులు ఉన్నాయి. విద్యా రంగంలో రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, రూ.123 కోట్లతో కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులు ఉన్నాయి. రూ.41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్ స్టాండ్లు, రూ.20 కోట్లతో మద్దూరులో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఎన్ఎ సి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రూ.20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం, రూ.59.30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.తిమ్మారెడ్డిపల్లిలో గురులోక మసంద్ ప్రభు మందిరం అభివృద్ధికి రూ.4.45 కోట్లు, కొడంగల్‌లో నిరంజన్ మఠం అభివృద్ధికి రూ.5.10 కోట్లు కేటాయించారు.హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.10 కోట్లతో పర్యాటక హోటల్ నిర్మాణం, రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారు.

రూ.46.08 కోట్లతో నిర్మించిన 10 భవనాల ప్రారంభం

రూ.46.08 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 10 ప్రభుత్వ భవనాలను ఈ పర్యటనలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. దుద్యాల సమీకృత మండల కార్యాలయ భవనం, కోస్గి సైన్స్ మ్యూజియం, హకీంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు, హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీటిలో ఉన్నాయి. దుద్యాల, బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్లు, బొంరాస్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొడంగల్ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయం, దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

నవంబర్ 9వ తేదీ (సోమవారం)

- సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి కొడంగల్ నివాసం నుంచి హకీంపేటకు బయలుదేరుతారు.
- రాత్రి 7 గంటల వరకు హకీంపేటలో నిర్వహించే భారీ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.
- ఈ సభకు రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల నుంచి దాదాపు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు తాటి వనం ధ్వంసంపై గౌడ సంఘం ఫిర్యాదు

వెంటనే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్ హామీ

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి) : తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం సుగుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఖాజీపూర్ గౌడ సంఘం నాయకులు గురువారం రోజు కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ప్రకటన తెలిపారు. కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో సర్వే నెంబర్లు 216, 132, 133 గల భూములు ఎస్.ఆర్.ఎస్.పి ముంపునకు గురైన ప్రభుత్వం తీసుకున్న భూమిలో దాదాపు 80 సంవత్సరాలుగా తాటి, ఈత వనం ఉందని, తాత, తండ్రుల నుండి వస్తున్న గీత వృత్తితోనే 50 గౌడ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం సుగుణాకర్ గౌడ్ తెలిపారు. గతంలో ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు ఈ చెట్లకు నంబరింగ్ ఇవ్వడం జరిగిందని, కానీ ప్రస్తుతం కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా దున్నుతూ, అందులో ఉన్న తాటి, ఈత చెట్లను తొలగిస్తూ, తమ జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని గౌడ సంఘం నాయకులు అధికారికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంటనే స్పందించి, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ కుల వృత్తిని, తమ జీవనాధారాన్ని కాపాడుతామని హామీ ఇచ్చిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పురుషోత్తం శ్రీనివాస్ తో పాటు పంజాల రమేష్, ఔడగోని శ్రీనివాస్, పురుషోత్తం ఆంజనేయులు, పురుషోత్తం ఏసు, పులి శ్రీను, పురుషోత్తం సత్తయ్య, వెంగళ వంశీ, ఔడగోని పరశురాం, వెంగళ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

